
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 94 హైదరాబాద్ మంగళవారం 28 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




## కేసీఆర్ కలుద్దామన్నా

# నేను కాదన్నా

### తెలంగాణాలో మొదటి సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నా నమ్మకం ఉంది : మోదీ

తెలంగాన వీణ, అదిలాబాద్ : కేసీఆర్ నన్ను బీజేపీతో కలిసి పని చేసేందుకు వచ్చాడు.. కానీ తెలంగాణా ప్రజల అభిస్తాం మేరకు నేను కేసీఆర్ తో కలవలేదని ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్తీక పౌర్ణమి శుభకాశాలు చెప్పి కురవి వీర భద్ర స్వామికి నమస్కారం చెప్పిన స్పీచ్ ప్రారంభించారు. తెలంగాణాను కాంగ్రెస్ బీఆర్ఎస్ లు నాశనం చేశాయన్నారు. తెలంగాణాలో మొదటి సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నా నమ్మకం ఉందన్నారు. దీంతో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పటు చేద్దామన్నారు. కేసీఆర్ నన్ను బీజేపీతో కలిసి పని చేసేందుకు వచ్చాడు.. కానీ తెలంగాణా ప్రజల అభిస్తాం మేరకు నేను కేసీఆర్ తో కలవలేదన్నారు. దీంతో మోడీని తిట్టే ప్రతి

మిగతా 2లో..







## కుటుంబపాలన అంతానికి సమయం ఆసన్నమైంది

### బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే : జేపీ నడ్డా

తెలంగాన వీణ, జగిత్యాల : రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనని, కుటుంబపార్టీలేనని.. బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణికి మద్దతుగా.. జగిత్యాల పట్టణంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలేనని జేపీ నడ్డా విమర్శించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలమయ్యిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కుటుంబపాలన నడుస్తోందని.. కల్వకుంట్ల కుటుంబపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసీఆర్.. తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన వాగ్దానాలను తీర్చలేకపోయారన్నారు. పేదలకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని మండిపడ్డారు. రాఫెల్, కామన్వెల్త్ గేమ్స్, 2జీ వంటి అనేక స్కాంలు జరిగాయన్నారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## కార్తీక పౌర్ణమి విశిష్టత పై యోగి సందేశం



తెలంగాణవీణ, హైదరాబాద్ :కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ భక్తులకు సందేశం ఇచ్చారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలోని సరయూ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఇవాళ సాయంత్రం వరకు ఈ పవిత్ర స్నానాలు కొనసాగనున్నాయి. దీంతో కార్తీక పౌర్ణమి విశిష్ఠత, ఈ పవిత్ర స్నానాల ప్రాముఖ్యతను వివరిస్తూ యోగి ఆదిత్య నాథ్ కార్యాలయం నుంచి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ట్వీట్(ఎక్స్) చేసింది.భారతీయ సంస్కృతి సంప్రదాయంలో కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున, విష్ణువు మత్స్య అవతారం ఎత్తాడు. ప్రళయం ముగిసే వరకు ఏడుగురు ఋషులను, వేదాలను రక్షించాడు. దానివల్లే విశ్వం పునర్నిర్మాణం సాధ్యమైంది. దీనితో పాటుగా శంకరుడు ఈ రోజున త్రిపురాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. ఈ పండుగ మానవులకు ప్రకృతితో మమేకమయ్యే అవకాశాన్ని కల్పిస్తుంది' అని తెలిపారు. అలాగే యూపీ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య కూడా భక్తులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈ కార్తీక పౌర్ణమి పవిత్ర స్నానాల కోసం అయోధ్య సరయూ నది వద్ద భారీ

మిగతా 2లో..

## రైతు బంధును నిలిపివేసిన ఈసీ




తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. రైతుబంధు నిధుల విడుదలకు ఇప్పటికే ఇచ్చిన అనుమతిని రద్దు చేసింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు నిధులు విడుదల చేయొద్దని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఎలక్షన్ కోడ్ నిబంధనలను మంత్రి హరీశ్ రావు ఉల్లంఘించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం రైతుబంధు విషయంలో రెండు రోజుల క్రితం ఈసీ సానుకూల నిర్ణయం వెలువరించింది. రైతుబంధు నిధులు విడుదల చేయడానికి అనుమతిచ్చింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల కారణంగా రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని గుర్తుచేస్తూ.. రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించ వద్దని షరతు విధించింది. ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ ఎన్నికల్లో లబ్ది పొందే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. ఈసీ అనుమతించడంతో ఈ నెల 28 నుంచి రైతుబంధు నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే, ఈసీ ఆదేశాల కారణంగా నిధుల విడుదల మరింత ఆలస్యం కానుంది.ఎన్నికల కమిషన్ తాజా ఆదేశాలకు మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలే కారణమని తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీశ్ రావు రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రస్తావించారు. మంత్రి మాటలను మీడియా ఆదివారం హైలెట్ చేసింది. దీనిపై ఫిర్యాదులు అందడంతో రైతుబంధు నిధులను ఆపేయాలంటూ ఆదేశాలు జారీ

## మూడేళ్లకు మించి కౌలుకు ఇస్తే.. ఆ భూమి మీద హక్కులు పోతాయి

- తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వనని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు
- కిరణ్ రెడ్డి మాటలను వ్యతిరేకిస్తూ ఒక్క కాంగ్రెస్ నేత రాజీనామా చేయలేదన్న సీఎం
- దామోదర రాజనర్సింహ ముసిముసి నవ్వులు నవ్వారని ఆగ్రహం
- ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతున్నాయన్న కేసీఆర్
- కాంగ్రెస్ వల్లే రైతుబంధు ఆగిపోయిందని విమర్శ
- గులాబీ జెండాతో అందరం పోరాడితేనే తెలంగాణ వచ్చిందన్న ముఖ్యమంత్రి

2లో..



## తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

- బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చిన ప్రియాంక గాంధీ
- ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి అవగాహన, చిత్తశుద్ధి లేవని ఆగ్రహం
- మీ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని పిలుపు

2లో..



## కార్తీక పౌర్ణమి విశిష్టత పై యోగి సందేశం



మొదటిపేజీ తరువాయి..
భద్రత ఏర్పాటు చేశారు. అయోధ్య ప్రాంతాన్ని 15 సెక్టార్‌లుగా విభజించి మూడు భద్రతా మండలాలుగా విభజించారు. భక్తుల రెస్క్యూ కోసం స్నాన ఘాట్ల వద్ద పోలీసులు, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్‌ఎఫ్), సహాయక సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేసిన సీనియర్ అధికారి తెలిపారు.

## ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా.. శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ



తెలంగాణ వీణ, శంషాబాద్ : శంషాబాద్ రాళ్ల గూడ ఇందిరమ్మ కాలనీలో ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి'నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే! జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతిడబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా..శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణఎన్నికల్లో రాజకీయనాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే – మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి అన్నారు.ఆదివారం శంషాబాద్ రాళ్లగూడ ఇందిరమ్మ కాలనీలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఖదిజ్ఞాసి వంశీ, జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి,రఘు,శివ, నరేష్,బలులు కలిసి ఆవిష్కరించారు.జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి స్వాతి మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృతమైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.జైభారత్ జాతీయ ఉపాధ్యక్షుడు ఖదిజ్ఞాసి వంశీ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే– భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు.జైభారత్ అభిమాని రఘు మాట్లాడుతూ ఎన్నికల్లో వోటర్లు తమ ఓట్లను డబ్బుకి మద్యానికి కాకుండా మంచి వ్యక్తులను ఎన్నుకొని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు.అనంతరం పట్టణంలో పలు చోట్ల ఫాంప్లెట్స్ ను పంచడం, పోస్టర్లను అతికించడం జరిగింది.

## బీసీ సంఘాలతో బీజేపీ ఆత్మీయ సమావేశం



తెలంగాణవీణ, మల్కాజిగిరి ; మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపి అభ్యర్థి ఎన్, రామచంద్రరావు బీసీ సంఘాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజా సేవ కొసమే ఎన్నికల బరిలో దిగానని ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోందని రాంచంద్రరావు తెలిపారు. బీసీ సంఘాలతో ఆత్మీయ సమావేశం బహుజనుల ఆకాంక్షలు నెరవేరతాయన్నారు. రాష్ట్రంలో బీజేపిని గెలిపిస్త బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతారన్నారు. మల్కాజిగిరి ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ బీజేపీని ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

## బీఆర్‌ఎస్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు




తెలంగాణ వీణ, హైదరాబాద్ : బీఆర్‌ఎస్‌కు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ నోటీసులు జారీ చేశారు. 'స్కాంగ్రెస్' అంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వడంపై ఎన్నికల సంఘం ఈ నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఈవో వికాస్ రాజ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరవై నాలుగు గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసులలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. ఇందులో భాగంగా తాము చేసిన పనులు... చేయబోయే పనులు.. అలాగే విపక్షాల ప్రభుత్వాలు అవినీతిమయం అంటూ వీడియోలు సోషల్ మీడియాలో వదులుతున్నాయి. స్కాంగ్రెస్' అంటూ బీఆర్‌ఎస్ ప్రకటనలు ఇవ్వడంపై ఈసీ తాజాగా నోటీసులు ఇచ్చింది.

# కేసీఆర్ కలుద్దామన్నా నేను కాదన్నా

మొదటిపేజీ తరువాయి..
చిన్న అంశాన్ని వాడుకుంటున్నారని తెలిపారు. తెలంగాణా అంటే సంప్రదాయాలకు టెక్నలజీ ల తెలంగాణా అన్నారు. కానీ ముఖ్య మంత్రి సీఎం మూఢ నమ్మకలను పెంచేలా ప్రవర్తిసున్నారు సీఎం కేసీఆర్ అని మండిపడ్డారు. ఫామ్ సీఎం మనకు అవసరమా? అని ప్రశ్నించారు. స్కాములు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం పైనా తెలంగాణా బీజేపీ సర్కార్ పంపుతోందన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు పార్టీలు అవినీతి ప్రోత్సహించారని మండిపడ్డారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే.. శాంతి వ్యవస్థను నష్టం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల.. బంజారా జాతులకు శ్రేయస్సు బీజేపీ కోరుకుంటుందని అన్నారు. ఆదివాసీల అది నేతల పరాక్రమాన్ని చెప్పే.. మ్యూజియం హైదరాబాద్ ఏర్పటు చేస్తున్నామని తెలిపారు. ములు గులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పటు చేశామన్నారు. ఆ యూనివర్సిటీ పేరును ఆదివాసీ ఆరాధ్య దైవం అయిన సమ్మక్క సరక్కల పేరు కూడా పెట్టామన్నారు. మాదిగల వర్గీకరణ బీజేపీ సకరిస్తుందన్నారు. సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యమన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గాలా లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగించలేదు దీంతో కేంద్ర తాగించిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గ లేదన్నారు. కేసీఆర్ నీళ్లు నిదులు ఇస్తా అన్నా కేసీఆర్ అవి ఇవ్వలేదు కానీ.. మోసాలు కన్నీళ్లు ఇచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణకు డబుల్ ఇంజన్ సర్కార్ కావాలని కోరుకుంటుందని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధి జరుగుతుంది.. గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.














# మూడేళ్లకు మించి కౌలుకు ఇస్తే ఆ భూమి మీద హక్కులు పోతాయి

తెలంగాణ వీణ, చేవెళ్ల: ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతున్నాయని... ఓటర్లు వివేకంతో ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీజేపీ నేతలు అబద్ధాలు చెపుతున్నారని విమర్శించారు. కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని... ఎవరైనా మూడేళ్లకు మించి కౌలుకు ఇస్తే ఆ భూమి మీద హక్కులు పోతాయని చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతుల భూములు నిశ్చింతగా ఉన్నాయని... రైతుల వేలిముద్ర లేకుండా భూరికార్డులను ముఖ్యమంత్రి కూడా మార్చలేరని అన్నారు. రైతుబంధు ఆపాలని గత నెలలోనే ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారని కేసీఆర్ దుయ్యబట్టారు. తాను విన్నవిస్తే... ఈ నెల 28న రైతుబంధు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం అనుమతించిందని చెప్పారు. కాంగ్రెస్ నేతలు మరో సారి ఫిర్యాదు చేస్తే రైతుబంధును మళ్లీ ఆపేసిందని తెలిపారు. తెలంగాణను 1956లో ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీనే అని కేసీఆర్ విమర్శించారు. మన తెలంగాణను ఆంధ్రలో కలపడం వల్ల 50 ఏళ్లు ఎన్నో ఇబ్బందులు పడ్డామని చెప్పారు. 2004లో ప్రకటించిన తెలంగాణను 2014 వరకు ఇవ్వలేదని.. తాను నిరాహారదీక్షకు కూర్చున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ తల వంచిందని అన్నారు. గులాబీ జెండాను పట్టుకుని అందరం పోరాడిన తర్వాతే తెలంగాణను ఇచ్చారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు పార్టీ చరిత్ర కూడా చూడాలని అన్నారు. చేవెళ్లలో నిర్వహించిన సభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వనని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని గుర్తు చేసిన కేసీఆర్**

కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, కానీ నాడు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. జోగిపేటలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణకు రూపాయి కూడా ఇవ్వనని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, కానీ ఆయన మాటలను వ్యతిరేకిస్తూ ఒక్క కాంగ్రెస్ పార్టీ నేత కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. పైగా ఆ సభలో ఉన్న దామోదర రాజనర్సింహ ముసిముసి నవ్వులు నవ్వారని అన్నారు. తెలంగాణ ప్రాంతం నష్టపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇక్కడి వారికి సింగూరు నీళ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. దామోదర రాజనర్సింహ దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వృథా అని మట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు మళ్లీ ఒక్కసారి అవకాశం అని అడుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసివేసి, భూమాత అని పెడుతారట.. అది భూమాత నా..? భూమేతనా..? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నేతలకు ఢిల్లీ, హైదరాబాద్‌కి తిరగడానికే సరిపోతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంతా ఆకలి రాజ్యమేనని, అలాంటి ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి? అన్నారు. ధరణి అనేది రైతులకు శ్రీరామ రక్ష లాంటిదన్నారు. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర ప్రజలకు తెలుసునని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకున్నామని వ్యాఖ్యానించారు.





# తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ నేడు భువనగిరిలో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇక్కడ చిన్న చిన్న దుకాణాలు ఉన్నాయని, రైతులు, విద్యార్థులు ఉన్నారని, వారు ఏం కోరుకుంటున్నారో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ఏమాత్రం అవగాహన, చిత్తశుద్ధి లేవని దుయ్యబట్టారు. ఏడేళ్ల క్రితం నోట్ల రద్దు సమయంలో ప్రజలు ఏటీఎం కేంద్రాలు, బ్యాంకుల వద్దకు డబ్బుల కోసం వెళ్లి ఎంతగా ఇబ్బంది పడ్డారో మనమంతా చూశామని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత కరోనా మనకు ఇబ్బందులను తీసుకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు కావాలంటే... మీ ఆశలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరి విషయాల్లో కేసీఆర్ ప్రభుత్వం కళ్లు మూసుకొని నిద్రపోతోందని విమర్శించారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
ఆంధ్రప్రదేశ్



### రూ.480 కోట్లతో
# అంబేద్కర్ స్మృతి వనం

**ప్రపంచానికి ఆదర్శం భారత రాజ్యాంగం**

**డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**



తెలంగాణ వీణ, తాడేపల్లిగూడెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డున 480 కోట్ల రూపాయలు వెచ్చించి అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ వెల్లడిరచారు. తమ ప్రభుత్వానికి అంబేద్కర్ పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి డిప్యూటీ సీఎం కొట్టు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతీయులంతా గర్వించే రోజు రాజ్యాంగ దినోత్సవం అన్నారు. స్వతంత్రం సిద్ధించాక మేధావులంతా కూర్చుని సార్వభౌమత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని, మన దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా రాజ్యాంగం రచించాలని కాన్స్టిట్యూషన్ అసెంబ్లీ ఏర్పాటు చేశారన్నారు. ప్రపంచ మేధావిగా కొనియాడబడిన మహా జ్ఞాని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఆ బాధ్యత అప్పగించడం జరిగింది అన్నారు. సరిగ్గా 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ దేశాలన్నీ ఆశ్చర్యపోయే విధంగా అత్యంత సమగ్రంగా భారత రాజ్యాంగాన్ని రచించి సమర్పించారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థగా మన భారతదేశం ప్రఖ్యాతి సాధించడానికి అంబేద్కర్ రాజ్యాంగం మూల స్తంభం వంటిది అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారతదేశం లోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. 125 అడుగులు ఎత్తు గల అంబేద్కర్ విగ్రహం దాని కింద మరో 80 అడుగులు పీఠంతో మొత్తం 205 అడుగులు ఎత్తున భారతదేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. 480 కోట్ల రూపాయిలు వ్యయంతో చేపట్టిన దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహంతో కూడిన ఈ అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తి కావచ్చాయన్నారు. త్వరలోనే దీనిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. 2014లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చంద్రబాబు కేటాయించిన 5 ఎకరాలు భూమి ప్రస్తుతం తుమ్మ చెట్లు, బ్రహ్మజెముడు చెట్లతో నిరుపయోగంగా ఉంది తప్ప అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తెలుగుదేశం హయాంలో ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు.కానీ వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం విజయవాడ నగరానికి నడిబొడ్డున అత్యంత ఖరీదైన ప్రదేశంలో దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుతో 480 కోట్లు వెచ్చించి అంబేద్కర్ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నారని, అంబేద్కర్ పట్ల తమకున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు తమ ప్రభుత్వం అర్పించే నిజమైన నివాళి ఇది అని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లు కర్రి భాస్కరరావు, బొద్దు సాయి బాబా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, దృశ్యకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, సగర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కర్నాటి కన్నయ్య, యూత్ లీడర్ కొట్టు విశాల్, మాజీ కౌన్సిలర్లు మేడపాటి జనార్దన్ రెడ్డి, మేడపాటి చెల్లారెడ్డి, పచ్చమట్ల సావిత్రి, సింగం సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, వార్డు ఇన్చార్జిలు బోలెమ్ రమణ, శానం రామకృష్ణ, పూడి ప్రసాద్, వట్టి బుజ్జి, మిద్దె ఆదినారాయణ, నీరుకొండ పండు, చామన సూర్యచంద్రరావు, కోడె సత్య శ్రీనివాస్, అశోక్, ప్రసాద్, మారిశెట్టి రమణ, ఇంకా పలువురు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

### హరిహర కళాక్షేత్రంలో జరిగిన జ్వాలాతోరణంలో పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

తెలంగాణ వీణ, కర్నూలు : కర్నూలు నగరంలోని సంకల్ బాగ్ లో ఉన్న హరిహర క్షేత్రంలో కార్తీకమాసం పౌర్ణమి పురస్కరించుకొని కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జ్వాలాతోరణం, కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై జ్వాలా తోరణంను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు బోధన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక దీపోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్వాలా తోరణం కార్తీక దీపోత్సవం నేపథ్యంలో ఆలయంతో పాటు ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంకల్పాలు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. దైవ కృప వల్ల ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా కొన్ని తెలియని విషయాలు కూడా జరుగుతున్నాయని ఇది ఈ స్థల మహిమ అని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో ప్రతి సంవత్సరం గరుడ పక్షి వచ్చి ఆకాశంలో ప్రదక్షిణలు నిర్వహించడం ఈ స్థల మహిమగా అభివర్ణించారు. అలాగే కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా జ్వాలాతోరణం, కార్తీక దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలిసిన ఈ ఆలయంలో కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వేదమంత్రాలతో నిరంతరం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ను కర్నూలు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కళ్లే చంద్రశేఖర శర్మ కార్యదర్శి హెచ్ కె రాజశేఖర్ రావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్ కె మనోహర్రావు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త కళ్ళే వేణుగోపాల్ శర్మ తో పాటు కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




### కోటి 52లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన
# ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా

**ఒక కోటి 14 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం**

**38 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు డ్రైన్‌లు ప్రారంభం**

**వార్డు పరిధిలో ఇప్పటికే నాలుగున్నర కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు పూర్తి**
















తెలంగాణ వీణ, నంద్యాల : ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానంగా పేద ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు చేస్తున్న కృషిలో భాగంగా నంద్యాల పట్టణం 35వ వార్డు సలీం నగర్ నందు నూతనంగా కోటి 14 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను సోమవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ సలహాదారుడు అభిబుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, శిల్ప మహిళా సాగర్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి ప్రారంభించారు. అలాగే 38 లక్షలతో నూతన సీసీ రోడ్డు, డ్రైన్లు, కల్వర్ట్స్ లను ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషా వలి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి, కౌన్సిలర్ భాషిద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకట రమణ పాల్గొన్నారు. నూతన అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 35 వేల నుండి 45 వేల మంది ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గాను పట్టణాలలో అర్బన్ హెల్త్ సెంటర్లను గ్రామాలలో వివిధ రకాల వైద్య సేవలను, వైద్యశాలలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా నంద్యాల పట్టణంలోని సలీం నగర్ ప్రాంతంలో ఒక కోటి 14 లక్షల వ్యయంతో నూతన అర్బన్ హెల్సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అర్బన్ సెంటర్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా స్థానిక ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలను అందుకునేందుకు శ్రమించాల్సిన అవసరం లేకుండా సమీప ప్రాంతంలో అన్ని వైద్య సదుపాయాలను కల్పిస్తూ అర్బన్ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ అర్బన్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పట్టణంలోని 35వ వార్డులో దాదాపు 4కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపేందుకు సంతోషిస్తున్నామన్నారు. సలీం నగర్ ప్రాంతంలో అత్యధికంగా పేదవారు నివసించే ప్రాంతమని వీరందరికీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా అర్బన్ హెల్త్ సెంటర్, బ్రిడ్జి, సిసి రోడ్లు, డ్రైనేజీలు కల్వర్టు లను నిర్మించడం జరిగిందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. నంద్యాల నియోజకవర్గం తరపున ప్రత్యేకంగా 35 వ వార్డు ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, , రాష్ట్ర దృశ్యకళలా డైరెక్టర్ సునీత అమృతరాజ్ ,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రహ్మణ్యం ,పున్న శేషయ్య ,జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, వార్డు వైసిపి నాయకులు పైలట్ ,కార్పెంటర్ మౌలాలి,స్థానిక సచివాలయ ఉద్యోగులు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6న ఏపీ ఎన్నికలు..?


తెలంగాణ వీణ, విజయవాడ : పీలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఒక వైపు ఆ ఎన్నికల హడావుడిలో బిజీగా ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు కూడా వేగంగా చేస్తున్నది. ఆ సార్వత్రిక ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది మార్చిలోనే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ఆరంభించేసింది. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి క్షేత్ర స్థాయి కార్యాచరణను ఎన్నికల సంఘం ఇప్పటికే దాదాపుగా పూర్తి చేసేసింది. ఈవీఎంలను జిల్లాలకు తరలిచినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమా చారం మేరకు ఎన్నికల షెడ్యూల్ ఫిబ్రవరి 2న విడుదలయ్యే అవకాశాలున్నాయి. అలాగే ఏపీలో మార్చి మొదటి వారంలోనే ఎన్నికలు జరుగుతాయని ఆ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 6న ఏపీలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఇక ఏపీలో ఓటర్ల జాబితాను సవరించి ముసాయిదాను ప్రకటించడం కూడా పూర్తయిపోయింది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ నాటికల్లా వాటిని పరిష్కరించే లక్ష్యంతో కేంద్ర ఎన్ని కల సంఘం ఉంది. అసలు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని గతంలో విస్తృ తంగా ప్రచారం అయ్యింది. అప్పట్లోనే కేంద్ర ఎన్నికల సంఘం అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కూడా చేసిందని అప్పట్లో రాజకీయవర్గాలలో జోరుగా చర్చ జరిగింది. అసలు ఏడాదిన్నర కిందటి నుంచే ఏపీలోని జగన్ సర్కార్ ముందస్తు ఎన్నికల ముచ్చటను తెరమీదకు తెచ్చింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల స్వయంగా ఈ విషయాన్ని అప్పట్లో ప్రకటించారు. అయితే తరువాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ ముచ్చట మరుగున పడిరది. వాస్తవానికి జగన్ కూడా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడం, ప్రభుత్వం ఫ్లాగ్ షిప్ గా భావిస్తున్న సంక్షేమ పథకాలకు కూడా నిధులు సమకూరు అవకాశం లేని పరిస్థితులు నెలకొనడంతో ఫథకాలు నిలిపివేసి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను మరింత పెంచుకునే కంటే.. అవి కొనసాగుతుండగానే ముందస్తుకు వెళ్లి లబ్ది పొందాలని జగన్ భావించినట్లు అప్పట్లో పరిశీలకులు విశ్లేషించారు. ప్రభుత్వ అడుగులు కూడా ముందస్తు దిశగానే పడుతున్నాయని అప్పట్లో రాజకీయ వర్గాలలో కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే ముందస్తుకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ముందస్తు మాట వెనుకకు వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలోనే మూడు నెలల కిందట జగన్ స్వయంగా వచ్చే ఏడాది మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రకటించి, అందుకు సన్నద్ధం కావాల్సిందిగా పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు మార్చి మొదటి వారంలోనే ఏపీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాటు చేస్తున్నది. వచ్చే ఏడాది ప్రథమార్ధంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లలో భాగంగానే ఏపీలో ఎన్నికల ఏర్పాటుకు కూడా వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల దిశగా ఇప్పటికే ఈసీ వేగంగా అడుగులేస్తోంది. ముందు జమిలి ఎన్నికల నిర్వహణకు వీలుగా ఏర్పాట్లు చేసుకున్న ఈసీ.. అనంతరం కేంద్రం మందుకు రాకపోవడంతో అసెంబ్లీ గడువు ముగిశాక ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆగస్టులో ప్రారంభించిన ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే కొత్త ఓటర్ల నమోదు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. తాజాగా ముసాయిదా ఓటర్ల జాబితాను వెల్లడిరచింది. డిసెంబర్ నెలలో వాటిలో అభ్యంతరాల్ని డిసెంబర్ వరకూ స్వీకరించి అనంతరం వాటిని పరిష్కరించనుంది. ఆ తర్వాత జనవరి మొదటివారంలోనే తుది ఓటర్ల జాబితాను ప్రచురించబోతోంది.దీని ఆధారంగా వచ్చే ఏడాది ప్రథమార్ధంలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. ఇదే క్రమంలో వచ్చే ఏడాది మార్చిలో ఏపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ఏపీ ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తాజాగా సంకేతం ఇచ్చారు. ఈ లెక్కన మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తే ఏప్రిల్ లోనే ఎన్నికలు ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కూడా కేవలం షెడ్యూల్ ప్రకటించిన నెల రోజుల్లోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ఏపీలోనూ షెడ్యూల్ ప్రకటన తర్వాత నెల రోజుల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఈసీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.




# గురికి ప్రాణదానం చేసిన మౌనిక

తెలంగాణ వీణ, శ్రీకాకుళం : తాను చనిపోతూ అవయవదానం ద్వారా మరో అయిదుగురుకి ప్రాణదానం చేసింది శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ యువతి అనుకోని ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన మౌనిక అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చిన తీరు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది. గ్రీన్ చానల్ ను ఏర్పాటు చేసుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మౌనిక ఆర్గాన్స్ ను తరలించే కార్యక్రమం జిల్లాలో ఆదివారం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కొత్త పేట గ్రామానికి చెందిన బొడిగి మౌనిక. శ్రీకాకుళం నగరంలోని రైతుబజార్ కు సమీపంలో ఉన్న సచివాలయంలో వి.ఆర్.వో గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 22వ తేదీన శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలికి సమీపంలోని వినాయక ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీఆర్వో మౌనిక తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు వారి కుటుంబీకులకు సమాచారం అందించడంతో పాటు.. వైద్య చికిత్స అందేలా చేశారు. తొలుత శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో, తదుపరి శ్రీకాకుళం మేడికవర్ ఆసుపత్రి, అనంతరం విశాఖపట్నం లోని అపోలో ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినప్పటికీ అప్పటికే మౌనిక బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు మౌనిక పరిస్థితిని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ క్రమంలో విశాఖ నుంచి తిరిగి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో మౌనికను చేర్పించారు. ఈ సమయంలో జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది మౌనిక పరిస్థితిని మరోసారి ఆమె కుటుంబానికి తెలియజేసి.. అవయవధానం చేసే అవకాశంపై వారికి వివరించారు. మరికొందరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని చెప్పగా అందుకు మౌనిక కుటుంబసభ్యులు అంగీకరించారు.ఓ వైపు తమ కుటుంబంలో విషాదం జరిగినా.. తమ కలల సౌధం కదలలేక మృత్యువుకు చేరువ అవుతున్న సమయంలోనూ వీఆర్వో కుటుంబం గొప్ప నిర్ణయం తీసుకుంది. తమ కుమార్తె మరణించినా.. మరో అయిదుగురుకి ప్రాణం ఇచ్చే అవకాశం ఉందని తెలుసుకుని మౌనిక అవయవాలను దానం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మౌనిక తల్లితండ్రులు అంగీకారం తెలపడంతో బ్రెయిన్ డెడ్ అయిన ఆమె అవయవాలను తరలించేందుకు ఆదివారం నాడు శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి నుండి గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు. పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుని కొన్ని గంటల లోనే మౌనిక అవయవాలను తరలించారు. మౌనిక గుండెను విశాఖపట్నం వరకూ రోడ్డు మార్గం గుండా తరలించి.. అక్కడి నుండి వాయు మార్గం ద్వారా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చేర్చారు. అదేవిధంగా ఒక మూత్ర పిండంను విశాఖపట్నం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి, మరొకటి శ్రీకాకుళం జెమ్స్ లోని మరో రోగికి, రెండు కళ్ళను రెడ్ క్రాస్ కు అందించారు. విషాద సమయంలోనూ గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న మౌనిక తల్లితండ్రులను అందరూ అభినందిస్తున్నారు. ప్రమాదవశాత్తూ కూతురు ప్రాణం పోయినా మరో అయిదుగురికి అవయవదానం చేయడం గొప్ప పని అంటూ మౌనికకు కన్నీటి వీడ్కోలు తెలుపుతున్నారు.





### నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ద్విచక్ర వాహనం ఢీ

తెలంగాణ వీణ, ప్రకాశం : పెద్దదోర్నాల నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని ద్విచక్రవాహనం ఢీకొట్ట దంతో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన దర్శనం రాంబాబు ఆదివారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుం రాంబాబు ఫైల్ ది. ఈ సంఘటనలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యమిత్రగా విధులు నిర్వహి స్తున్న దర్శనం రాంబాబు 40 మృతి చెం దాడు. స్థానికుల సమాచారం మేరకు.ద్విచక్ర వాహనం పంచర్ కావటంతో ఇంటికి నడుచు కుంటూ వెళ్తున్న రాంబాబును ద్విచక్రవా హనం ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయా లైన రాంబాబును వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన యువకుడు మరో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు స్థాని కులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.



## తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కేరళ మాజీ హోంమంత్రి రమేష్ చెన్నితాల**



తెలంగాణవీణ, కీసర ; తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోతుందని కేరళ మాజీ హోంమంత్రి రమేష్ చెన్నితాల పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్‌లో నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరైయ్యారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ చెన్నితాలా మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కడతారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహార్ నగర్ లో కొనసాగుతున్న మట్టి మాఫియా

**గుట్టలను కొల్లగొడుతున్న ఘనులు..**
**అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు**
**విలేకర్లపై రాళ్లదాడి.. కేసునమోదు**



తెలంగాణవీణ, జవహర్ నగర్ ; జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటషన్ పరిధిలో విచ్చలవిడిగా మట్టి మాఫీయా చలరేగిపోతోంది. పరిసర ప్రాంతాల్లోని గుట్టలను కొల్లగొట్టి యధేచ్ఛగా మట్టితవ్వకాలు నిర్వహిస్తున్నారు. గతంలో పలు మార్లు కేసులు నమోదు చేసినా వీరి వ్యవహారంలో మాత్రం ఏలాంటి మార్పు రావటం లేదు. దర్జాగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. తాజాగా స్థానిక విలేకరిపై రాళ్ల దాడి చేసిన వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేశారు. విలేకర్లపై దాడులను నిరసిస్తూ స్థానిక జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. జర్నలిస్తులపై దాడులకు పాల్పిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. విలేకర్లను రాళ్ళతో దాడి చేసి చంపడానికి యత్నించిన నర్సిహ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డిలపై కేసు నమోదు జర్నలిస్ట్ లపై రాళ్ళతో దాడిచేసి చంపుతానని బెదిరిస్తూ వీరంగం సృష్టించిన కరుడుగట్టిన మట్టిమాఫియా బ్రదర్స్ నర్సిహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. జవహర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామ్ కథనం ప్రకారం విధినిర్వహణలో భాగంగా లక్ష్మీనర్సిహ్మా కాలనీలో సర్వే నంబర్ 691లోని గుట్టను తవ్వి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఫోటోలు తీసినందుకు, నర్సిహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు విలేకరులను అడ్డగించి అందరూ చూస్తుండగా నానా బూతులు తిడుతూ చేయి చేసుకోవడమే కాకుండా, రాళ్ల దాడిచేసి, ఇక్కడికి విలేకరులు ఎవ్వరు రావొద్దని ఒకవేళ వస్తే వేణును చంపినట్టు చంపుతానని బెదిరిస్తూ చేతిలోని సెల్ ఫోన్లను బలవంతంగా లాక్కొని ఫోటోలను డిలీట్ చేసి అనుచరులతో కలిసి భయబ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ సంఘటనపై బాదితుడు శంకరాచారి ఇచ్చిన పిర్యాధుమేరకు విచారణ జరిపి సెక్షన్ 341, 324, 506, 34 ఐపీసి కింద కేసునమోదు చేసామని తెలిపారు. వీరిపై గతంలో ఉన్న నేరచరిత్రను పరిశీలిస్తున్నామని దాదాగిరి గుండాగిరి చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించమని హెచ్చరించారు.



## వినూత్న రీతిలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ప్రచారం

తెలంగాణవీణ, కాప్రా ; ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని హాన్స్ ఎంక్లేవ్, పల్లె పారడైజ్, మార్కండేయ నగర్ లలో వినూత్న రీతిలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని విషయాలను తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. మహిళలకు కుంకుమ బొట్టు పెడుతూ... బిఆర్ఎస్ పార్టీ గుర్తు అంబాసిడర్ కారును ప్రతి ఇంటిలోని చిన్నారులకు అందజేశారు. అదేవిధంగా 30వ తారీకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. తద్వారా రాష్ట్రంలో కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు.





## ఘనంగా ఆయ్యప్ప స్వామి మహాపడిపూజ



తెలంగాణవీణ, కాప్రా ; కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్లో అయ్యప్ప భక్త బృందం కుషాయిగూడ అధ్వర్యంలో అయప్ప స్వామి మహచడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ అధ్వర్యంలో మండా గంగాధర్ రావు బింగిశ్రీనివాస్ రావుల 18వ మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. పూజా ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు, సుభ్రమణ్యాస్వామి, అయ్యప్ప స్వామిల ప్రతిమలతో కేరళ శభరిమల ఆలయం మాదిరిగా బంగారు వర్ణంతో కుడిన 18 పడి మెట్లను ఏర్పాటు చేసి పూలు, పండ్లతో అందంగా అలంకరించారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖరరెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకు స్వామివారి కీర్తనలు, భజనలతో ఆప్రాంగణమంత అయ్యప్ప స్వామి నామస్మరణతో మారుమోగింది. కోదాడ భాస్కర్ గురు స్వామి భక్త బృదం అలపించిన పాటలకు కన్నెస్వాములు, భక్తులు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశా రు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఉప్పలపాటి రఘు, ఎస్ అర్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు , వీరశేకర్, అమర్నాద్ ఎస్.రామారావు, మఖార్జునరెడ్డి, బదార్ల సాంబ శివరావు, కోమటినేని విష్ణుమోహనరావు బి.అనంద్ గౌడ్, మధుకరరెడ్డి, స్వాములు వివిధ పార్టీల నాయకులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రధాని మోదీ రోడ్ షో..

# జన సంద్రమైన భాగ్యనగరం

తెలంగాణవీణ, హైదరాబాద్ ; తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. భారీ ర్యాలీతో తన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగించారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ మెగా రోడ్ షో చేపట్టారు. గంటపాటు ఈ రోడ్ షో కొనసాగింది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి కాచిగూడ వీర సావర్కర్ విగ్రహం వరకు రెండున్నర కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించారు ప్రధాని మోదీ. కాచిగూడ వీరసావర్కర్ విగ్రహం దగ్గర ప్రధాని మోదీ ప్రసంగం అనంతరం రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. మహబూబాబాద్ సభలో బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు ప్రధాని మోదీ. తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ కబంధ హస్తాల నుంచి విముక్తి కల్పిస్తామన్నారు. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నేతలను తప్పకుండా జైలుకు పంపిస్తామన్నారు ప్రధాని మోదీ. తెలంగాణకు తప్పకుండా తొలి బీసీ ముఖ్యమంత్రిని అందిస్తామన్నారు మోదీ. బీజేపీ పెరుగుతున్న శక్తి అని కేసీఆర్ చాలా కాలం క్రితమే గ్రహించారని అన్నారు. బీజేపీతో ఎలాగైనా దోస్తీ చేయాలని కేసీఆర్ చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా బీజేపీ ఎప్పటికీ ఏమీ చేయదన్నారు. కేసీఆర్‌ను బీజేపీ తిరస్కరించినప్పటి నుంచి బీఆర్ఎస్ భయాందోళనకు గురవుతోందన్నారు.అనంతరం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరిలోకి దిగిన కరీంనగర్ నియోజకవర్గంలోనూ ప్రధాని మోదీ భారీ బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ తొలి ముఖ్యమంత్రి బీసీయే అవుతారని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ప్రస్తుతం తెలంగాణ వయస్సు పదేళ్లని.. వచ్చే ఐదేళ్లు తెలంగాణ భవిష్యత్తుకు కీలకమని అన్నారు ప్రధాని మోదీ. వచ్చే ఐదు సంవత్సరాల్లో దేశంలోనే నెంబర్ వన్ కావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో మార్పు గాలి వీస్తోందని.. మార్పు తథ్యమని అన్నారు. ప్రజలను మోసం చేసేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ బీఆర్ఎస్, కాంగ్రెస్ వదిలిపెట్టలేదన్నారు ప్రధాని మోదీ. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తీవ్రవాద సంస్థలకు ఊతం లభిస్తుందన్నారు. బీజేపీ మాత్రమే దేశ ప్రతిష్ఠను పెంచుతుందని మోదీ స్పష్టం చేశారు. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయాలని ప్రయత్నించామని.. కానీ బీఆర్ఎస్ సర్కార్ అడ్డుకుందని మోదీ ఆరోపించారు.



రైతులకు నీళ్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ లక్షల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబం అవినీతి అన్నింటిపై విచారణ జరుగుతుందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ.చలోక్తులు, చమత్కాలతో పాటు తెలుగు భాషలో మాట్లాడి ఓటర్లను తెగ ఆకట్టుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్, కేసీఆర్ ఒక్కటే. నీళ్లు, నిధులు, నియామకాలు అని నినదించిన కేసీఆర్ పదేళ్లలో చేసిందేంటి? వీటిని స్పష్టమైన తెలుగులో చెప్పారు. బీజేపీ వస్తే మోదీ గ్యారెంటీ ఎలా ఉంటుందో, అసలు మోదీ గ్యారెంటీ ఏంటో కూడా తెలుగులోనే చెప్పుకొచ్చారు.119 అసెంబ్లీ స్థానాలున్న తెలంగాణలో ఈసారి బీజేపీ తన సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ సీనియర్ నేతలు భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ప్రధాని మోదీ మహబూబాబాద్, కరీంనగర్‌లో ర్యాలీలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లో ప్రధాని మోదీ రోడ్‌షో చేపట్టారు. అదే సమయంలో, హోంమంత్రి అమిత్ షా కూడా సోమవారం తెలంగాణలో రెండు రోడ్ షోలు, ర్యాలీలో ప్రసంగించారు.

## చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం

తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అక్కడ నెలకొన్న తాజా పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశారు చైనాలో కేసుల పెరుగుదల వల్ల భారత్‌కు వచ్చే ప్రమాదమేమీ లేదని స్పష్టం చేశారు. అయితే, ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్యం, ఆసుపత్రి సంసిద్ధత చర్యలను వెంటనే సమీక్షించాలని ఆదేశించారు.చైనా పరిస్థితులు ఇక్కడ సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలు, ఇతర ఏర్పాట్లపై సమీక్ష చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించారు. ఆసుపత్రుల్లో పడకలు, మందులు, ఆక్సిజన్ సదుపాయాలు, టెస్టింగ్ కిట్లు వంటివి తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, ఇన్ ఫ్లుయెంజా వైరస్‌లతో బాధపడేవారి నమూనాలను ల్యాబ్స్‌కు పంపించాలని సూచించారు. మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడిరచిన కరోనా మహమ్మారి కి పుట్టినిల్లయిన చైనా లో మరో కొత్త వైరస్ వ్యాప్తి ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. చైనాలో మైకోప్లాస్మా న్యుమోనియా ఇన్‌ఫ్లుయెంజా కేసులు ఒక్కసారిగా పెరిగిన విషయం తెలిసిందే. అక్కడి బడుల్లో ఈ వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని దవాఖానలు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. అక్కడ తాజా పరిస్థితులు మునుపటి కరోనా సంక్షోభాన్ని గుర్తుకుతెస్తున్నాయి.


## లింక్, ఓటిపీ లేకుండానే డబ్బులు మాయం

తెలంగాణ వీణ, బెంగళూరు : దేశవ్యాప్తంగా సైబర్ మోసాల కేసులు పెరుగుతున్నాయి. ప్రజలు ఎలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉన్నప్పటికీ, మోసగాళ్లు మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను కనిపెడుతున్నారు. అలాంటి ఘటనే ఒకటి కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటుచేసుకుంది. ఇక్కడ 43 ఏళ్ల మహిళ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసానికి గురైంది. ఎలాంటి ఓటీపీ, లింక్ పంపకుండానే మహిళ డిజిటల్ వాలెట్ నుంచి రూ.లక్ష నగదును దుండగులు డ్రా చేశారు. సైబర్ దుండగుల ఈ కొత్త పద్ధతి తెలిసి ప్రజలు, పోలీసులు కూడా ఆశ్చర్యపోతున్నారు.మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, బుధవారం సాయంత్రం 4.45 నుండి 5 గంటల మధ్య దుండగుడు తన తండ్రి పేరును వాడుకుని రూ. 1 లక్ష రూపాయలు స్వాహా చేసాడు. అందుకు సంబంధిచిన ఆమె ఎలాంటి లింక్‌ను క్లిక్ చేయలేదని చెప్పింది. ఎటువంటి ◌ూఖ కూడా తనకు రాలేదని, ఎవరితోనూ ఎలాంటి ఓటీపీ నెంబర్ తను షేర్ చేయలేదని చెప్పింది. కానీ, మోసగాడు తన తండ్రికి సన్నిహితుడని చెప్పాడని బాధిత మహిళ తెలిపింది. ఆ తర్వాత అతడు తనను డబ్బు పంపమని అడిగాడు. ఈ మేరకు ఆమె ఫోన్‌కు ఓ మెసేజ్ పంపాడు. అంతే..తప్ప తాను ఎలాంటి ఓటీపీని షేర్ చేయలేదని, లింక్‌పై క్లిక్ చేయలేదని ఆ మహిళ చెప్పింది. ఇదిలావుండగా 15 నిమిషాల్లోనే ఆమె ఖాతా నుంచి లక్ష రూపాయలు డ్రా అయ్యాయని బాధిత మహిళ వాపోయింది.మహిళ ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్‌లో ఇది కొత్త ట్రెండ్‌గా పోలీసులు అభివర్ణిస్తున్నారు. డబ్బు చోరీకి అనుమతించే కోడ్‌తో టెక్స్ట్ సందేశాలు ఎన్‌క్రిప్ట్ చేయబడతాయని సైబర్ క్రైమ్ నిపుణులు తెలిపారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.కానీ, ఈ కేసులో పోలీసుల నిర్లక్ష్యమే కారణమని మహిళ ఆరోపించింది. గవర్నర్, సీఎం భద్రతతో బిజీగా ఉన్నామని చెప్పి పోలీసులు ఫిర్యాదు నమోదు చేయలేదని అంటున్నారు. డబ్బు పోగొట్టుకున్న గంటలోపే పోలీస్ స్టేషన్‌కు వెళ్లానని మహిళ చెప్పింది. మోసగాడి ఖాతాను స్తంభింపజేయాలని తాను పోలీసులను కోరానని చెప్పింది. కానీ, వారు ఆలస్యం చేశారని ఆమె ఆరోపించింది. పైగా పోలీసులకు హిందీ, ఇంగ్లీష్ తప్ప మరో భాష రాకపోవటంతో తాను చెప్పిన ఫిర్యాదును వారు అర్థం చేసుకోలేదని కూడా బాధిత మహిళ ఆరోపించింది. అంతేకాదు.. తాను పోలీస్ స్టేషన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ దుండగుడు తనకు ఫోన్ చేస్తూనే ఉన్నాడని, మరుసటి రోజు తనకు 22 సార్లు ఫోన్ చేశాడని మహిళ చెప్పింది. బేటా నా కాల్‌ని అటెండ్ చేయండి, మీ ఖాతా నుండి బదిలీ అయిన డబ్బును నేను పంపుతాను అనే మెసేజ్ కూడా వచ్చిందని బాధిత మహిళ చెప్పింది.

## వైభవంగా కోటి దీపోత్సవం

తెలంగాణ వీణ, ఇంద్రకీలాద్రి : కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కోటి దీపోత్సవాన్ని అత్యంత వైభ వంగా నిర్వహించారు.విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రదోషకాలంలో దీప ప్రజ్వ లనతో కోటి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండుగ గా జరిగింది.ఆలయ ప్రాం గణంలో కోటి దీపాలను భక్తులు,ఆలయ సిబ్బం ది, బోర్డు సభ్యులు వెలిగించారు. దేదీప్యమైన వెలుగుల కాంతిరేఖల్లో ఇంద్రకీలాద్రి స్వర్ణ శోభితంగా వెలు గులు చిమ్మింది. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే చిన్న గోపురం వద్ద ఏర్పాటుచేసిన జ్వాలా తోరణం వద్ద ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వ హించి జ్వాలాతోరణాన్ని వెలిగించారు. ఈ కోటిదిపోపోత్సవంలో పాల్గొనేందు కు, తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు ఆలయా నికి తరలివచ్చి,దీపాలు వెలిగించి అమ్మవారిని స్వామి వారి ని పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## దేవుడి సాక్షిగా? హమీలు నేరవేర్చుతా



తెలంగాణ వీణ, మహేశ్వరం : మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన గారి లక్ష్మారెడ్డి సోమవారం శివగంగ ఆలయంలో పార్టీ గ్యార ంటీ, మ్యానిఫాస్ట్‌కు ప్రత్యేక పూజలు నిర వ్హించారు. మ హేశ్ వ్ర ం శివాలయం లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, పార్టీ డిక్లరేషన్లు, మరియు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లను దెవుడి దగ్గర పెట్టడం జరిగింది. నియోజకవర్గ అభ్యర్థి కేఎల్‌ఆర్ గారి తో పా టు నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అనుభంద విభాగాల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు అందరు కలిసి దేవుడి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పిన హామీలన్ని నెరవేరుస్తామనే ప్రతిజ్ఞ చేశారు.

## చాపరాయి జలపాతంలో పొట్టెత్తిన పర్యాటకులు

తెలంగాణ వీణ, దుంబ్రిగుడ : మండలంలో పర్యటక కేంద్రమైన చాపరాయి జలపాతంలో సోమవారం పర్యాటకులు పోటెత్తారు. అధిక సంఖ్యలో పర్యాటకులు తరలిరావడంతో చాపరాయి జలపాతం పర్యాటకులతో కిటకిటలాడిరది. మైదాన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వాహనాల్లో తరలిరావడంతో జలపాతంలో వాహనాల రద్దీ ఏర్పడిరది. ఇక్కడికి సందర్శించిన పర్యాటకులు సరదాగా జలపాతంలో జారుకుంటూ స్నానాలు చేస్తూ ఆనందంగా గడిపారు. కుటుంబ సమేతంగా రోడ్డు కిరువైపులా వనభోజనాలు చేస్తూ ఆటపాటలతో ఆనందంగా గడిపారు. రోడ్డు కిరువైపులనున్న పూల తోటల్లో పర్యాటకులు ఫోటోలు తీసుకుంటూ సందడి చేశారు.

# హైదరాబాద్ నుంచి డ్రిల్లింగ్ మిషన్

తెలంగాన వీణ, డెహ్రాదూన్ : ఉత్తరాఖండ్ రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఉత్తరాఖండ్లోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను మరికొన్ని గంటల్లో బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. అమెరికన్ ఆగర్ డ్రిల్లింగ్ మిషన్ ద్వారా 800 మిల్లీ మీటర్ల వ్యాసం ఉన్న పైపులను 45 మీటర్ల మేర శిథిలాల గుండా సమాంతరంగా ప్రవేశపెట్టారు. గత రాత్రి స్టీల్ మెష్ పైపునకు అడ్డుపడడంతో పైపులైన్‌ను ప్రవేశపెట్టే ప్రక్రియ నిలిచిపోయింది. మెషన్‌ను గ్యాస్ కట్టర్లతో కట్ చేసి.. ఉదయానికి పూర్తిగా తొలిగించారు. ఇప్పుడు ఆఖరి పైపును శిథిలాల ద్వారా కార్మికులు ఉన్న చోటకు చేర్చారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఫ్ బృందం సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు వారు ముందే ట్రయల్ నిర్వహించారు. ఇది ఎంతో ఆసక్తికరంగా సాగింది. ప్రత్యేకంగా తయారు చేయించిన చక్రాల స్ట్రెచర్‌ను ఆక్సిజన్ కిట్‌తో పాటు కార్మికుడికి పంపనున్నారు. స్ట్రెచర్‌పై పడుకున్న కార్మికుడిని తాళ్ల సహాయంతో బయటకు లాగనున్నారు. ఒకరి తర్వాత ఒకరిని బయటకు చేర్చేలా ప్రణాళిక పూర్తి చేశారు. ఇందుకు విజయవంతంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.ఇందుకోసం విదేశాల నుంచి నిపుణులతో పాటు అమెరికా నుంచి ◌ంబీణ బీతీ ఓజీఇష్ట్రతినివ తెప్పించారు. కానీ ఆ మెషీన్ డ్రిల్లింగ్ చేస్తుండగానే విరిగిపోయింది. సొరంగంలోనే ఇరుక్కుపోయింది. ఇప్పుడు దాన్ని బయటకు తీసుకురావడమూ పెద్ద సవాలుగా మారిపోయింది. ఈ మెషీన్‌ని కట్ చేసేందుకు ఓ మెషీన్ అవసరమైంది. ఈ యంత్రాన్ని హైదరాబాద్ నుంచే తరలించారు. ప్లాస్మా కట్టర్ మెషీన్‌ని ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తెప్పించారు. ఓ ఛార్టర్ ఫ్లైట్‌లో ఏపీలోని రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుంచి డెహ్రాడూన్‌లోని జాలీ గ్రాంట్ ఎయిర్‌పోర్ట్‌కి తరలించారు. అక్కడి నుంచే నేరుగా సిల్‌క్యారా సొరంగం వద్దకు తీసుకెళ్లారు. మైక్రో టన్నెలింగ్ ఎక్స్‌పర్ట్ క్రిస్ కూపర్ ఈ ఆపరేషన్‌ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్లాస్మా కట్టర్ మెషీన్‌తో ఆగర్ మెషీన్ స్టీల్‌ని కట్ చేయనున్నారు. మరో 16 మీటర్ల మేర కట్ చేస్తే తప్ప ఆ మెషీన్‌ని పూర్తిగా సొరంగంలో నుంచి బయటకు తీసు కొచ్చే అవకాశం లేదని వెల్లడిరచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఈ ఆపరేష న్‌పై స్పందించారు. త్వరలోనే ఆగర్ మెషీన్‌ని బయటకు తీసుకొస్తామని వెల్లడిరచారు. ఆ తరవాతే మాన్యువల్ డ్రిల్లింగ్ మొదలవుతుందని వివరించారు. ప్లాస్మా మెషీన్ స్టీల్‌ని చాలా తొందరగా కట్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి ప్లాస్మా కట్టర్ మెషీన్‌ని తెప్పించాం. ఉదయం నుంచి అది పని చేస్తూనే ఉంది. చాలా వేగంగా ఈ పని కొనసాగుతోంది. 14 మీటర్ల మేర ఇంకా కట్ చేయాల్సి ఉంది. ఆగర్ మెషీన్‌ని కట్ చేసి బయటకు తొలగించాల్సి ఉంటుంది. త్వరలోనే ఇది పూర్తవు తుంది. ఆ తరవాత మాన్యువల్ డ్రిల్లింగ్ మొదలవుతుందని` పుష్కర్ సింగ్ ధామి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి తెలిపారు.సాంకేతికతంగా రెస్క్యూ ఆపరేషన్‌కి ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇదే ఆలస్యానికి కారణమవుతోంది. ముఖ్యంగా ఆగర్ మెషీన్ విరిగిపోవడం పెద్ద సమస్యగా మారింది. ప్రకారం...గత 24 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్‌లో ఏ కదలికా లేదు.



## 15 లక్షల కిలోమీటర్లు
# ప్రయాణం చేసిన ఆదిత్య

తెలంగాణ వీణ, బెంగళూరు : చంద్రయాన్ ? 3 తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరో మిషన్ ఆదిత్య. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య మిషన్‌ను ఇస్రో చేపట్టింది. ఈ క్రమంలో ఆదిత్య ఎల్`1 ప్రయాణం తుది దశకు చేరుకుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. జనవరి 7 కల్లా ఆదిత్య వ్యోమనౌక ఎల్`1 పాయింట్‌కు చేరుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతం తుది ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు.సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. 125 రోజుల్లో 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత సూర్యునికి సమీపంలో ఉన్న ఎల్`1 పాయింట్‌ను చేరుకునే లక్ష్యంతో దీన్ని ప్రయోగించారు. ఎల్`1 పాయింట్ నుంచి సూర్యుడి చిత్రాలను తీసి భూమికి పంపించనుంది. సూర్యుడిపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఇవి ఇస్రోకు ఉపయోగపడనున్నాయి.ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్`లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తి చేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరి చేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్`లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య`ఎల్1 అంతరిక్ష వాహక నౌక.. ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా.. ఆదిత్య`ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే.పీఎస్ఎల్ సీ`57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్`1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడి వైపు బయలుదేరింది. దాదాపు 120 రోజుల పాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్‌కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌర గాలులు, సౌర తుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.

## ఏబీవీపీ 69వ జాతీయ మహాసభలను
# విజయవంతం చేయండి

**ఏబీవీపీ బాగ్ కన్వీనర్ కార్తీక్**

తెలంగాణ వీణ, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 69వ జాతీయ మహాసభల పోస్టర్ ని రిలీజ్ చేయడం. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు కార్తీక్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢల్లీి మహానగరంలో ఏబీవీపీ జాతీయ మహాసభలు నిర్వహించబోతుంది. విద్యార్థి పరిషత్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,లక్షల మందికి పైగా దేశంలో ఉన్నటువంటి అనేకమంది విద్యార్థులను ఈ ఢల్లీి మహానగరానికి తరలివచ్చి బురారి లో డిడిఏ గ్రౌండ్ 30 ఎకరాలలో ఇంద్ర ప్రస్థానం నగరం పేరిట డెన్సిటీని నిర్మించి ప్రధాన సభా మండపానికి పూర్వ అఖిల భారతీయ సంఘటన కార్యదర్శి, గా మధన్ దాస్ పేరును పెట్టడం జరిగింది. 40 సంవత్సరాలు లోబడి ఉన్నటువంటి యుక్త వయసులో ఉన్నటువంటి సమాజ శ్రేయస్ కోసం పని చేసినటువంటి అనేక మంది యువకుల ప్రోత్సాహం కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యశ్వంత్ రావు కేల్కర్ యువ పురస్కారాన్ని అందజేస్తుం దని,అలాగే దేశంలో ప్రధాన పౌరుడైనటువంటి నరేంద్ర మోడీ విద్యార్థి పరిషత్ యొక్క కార్యక్రమానికి ఒకరోజు అతిధి గా రావడం జరుగుతుందని .దేశంలో జరుగుతున్నటువంటి విషయాలపై చర్చిస్తూ దేశంలో ఉన్నటువంటి అనేక విద్యారంగ సమస్యలపై సమగ్రంగా, దేశంలోని యువత యొక్క పాత్ర, ఉపాధ్యాయుల యొక్క పాత్ర గురించి ఆ నాలుగు రోజులు చ ర్చించుకుని విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం అనేక రాష్ట్రాలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా చర్చించి అఖిల భారతీయ స్థాయిలలో సమస్యల పోరాటా నికి విద్యార్థి సమస్యల సమగ్ర నివేదికను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం ఈ 75 సంవత్సరాల విద్యార్థి పరిషత్ యొక్క ప్రయాణాన్ని స్మరించుకుంటూ విద్యారంగ అభివృద్ధి కోసం పాటుపడడం విద్యార్థి పరిషత్ కార్యకర్తలు రానున్న రోజుల్లో జరగబోయే అనేక మైనటువంటి విషయాలపై చర్చిస్తూ విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచేటువంటి ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయడం కోసం ఈరోజు పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగిందని, ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని,దేశ రాజధాని అయినటువంటి ఢల్లీి మహానగరంలో నిర్వహించబోతుంది. విద్యార్థి పరిషత్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,పది లక్షలకు మందిపైగా దేశంలో ఉన్నటువంటి అనేకమంది విద్యార్థులను ఈ ఢల్లీి మహానగరానికి తరలివచ్చి బురారి లో డిడిఏ గ్రౌండ్ 30 ఎకరాలో ఇంద్ర ప్రస్థానం నగరం పేరిట డెన్సిటీని నిర్మించి ప్రధాన సభా మండపానికి పూర్వ అఖిల భారతీయ సంఘటన కార్యదర్శి, ఖీూ సర్ సంఘ చాలక్ గా మధన్ దాస్ పేరును పెట్టడం జరిగింది. 40 సంవత్సరాలు లోబడి ఉన్నటువంటి యుక్త వయసులో ఉన్నటువంటి సమావేశం కోసం పని చేసినటువంటి అనేక మైన యువకుల ప్రోత్సాహం కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యశ్వంత్ రావు కేల్కర్ యువ పురస్కారాన్ని అందజేస్తుంది అలాగే దేశంలో ప్రధాన పౌరుడైనటువంటి నరేంద్ర మోడీ గారు విద్యార్థి పరిషత్ యొక్క కార్యక్రమానికి ఒకరోజు రావడం దేశంలో జరుగుతున్నటువంటి విషయాలపై చర్చిస్తూ దేశంలో ఉన్నటువంటి అనేక విద్యారంగ సమస్యలపై సమగ్రంగా, దేశంలోని యూత్ యొక్క పాత్ర ఉపాధ్యాయుల యొక్క పాత్ర గురించి ఆ నాలుగు రోజులు చర్చించుకుని విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం అనేక రాష్ట్రాలో నెలకొన్న సమస్యలను సమగ్రంగా చర్చించి అఖిల భారతీయ స్థాయిలలో సమస్యల పోరాటానికి విద్యార్థి సమస్యల సమగ్ర నివేదికను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం ఈ 75 సంవత్సరాల విద్యార్థి పరిషత్ యొక్క ప్రయాణాన్ని స్మరించుకుంటూ విద్యారంగం మరింత పాటు పడడం కోసం విద్యార్థి పరిషత్ కార్యకర్తలు రానున్న రోజుల్లో జరగబోయే అనేక మైనటువంటి విషయాలపై చర్చిస్తూ విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకంగా నిలిచేటువంటి ఈ జాతీయ మహాసభలను విజయవంతం చేయడం కోసం ఈరోజు పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు వంశీ, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**బద్వేలు మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డికి సిపిఐ వినతి**



తెలంగాన వీణ, బద్వేలు: ద్వేల్ లో విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం సిపిఐ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు పెరుగుతున్న విష జ్వరాలకు కారణం అవుతున్న దోమల నివారణకు స్వైర విహారం చేస్తున్న పందులు ఊరికి దూరంగా తరలించడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని సోమవా. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు మరియు పట్టణ కార్యదర్శి పెద్దుల్ల పల్లి బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 130 కోట్ల నిధులతో ఆర్భాటంగా కనీస ఆలోచన లేకుండా వేసిన సీసీ రోడ్ల వలన రోడ్లతోపాటు డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడంతో కొన్ని ప్రాంతాలు వర్షపు నీరు నిలువ చేరడంతో దోమలకు నిలయాలుగా మారి దుర్వాసన వెలువరిస్తూ సీజనల్ వ్యాధులకు మూలాలుగా మారుతున్నాయని, సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు పేరుతో వేలాది రూపాయలు భారం పడుతున్నదని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలోని పేదల కాలనీలలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్, ఫాగింగ్ మరియు దోమల నివారణకు కావలసిన తక్షణ చర్యలను చేపట్టాలని వారు కోరారు. అలాగే పట్టణంలో కుక్కలు మరియు పందుల బెడద ఎక్కువైనదని ఇటీవల ఆంజనేయ నగర్ తో సహా అనేక ప్రాంతాలలో చిన్నపిల్లలు కుక్కల దాడికి గాయాలపాలై హాస్పిటల్లో చేరుతున్నారని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలు మరియు పందులను ఊరికి దూరంగా తరలించి సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, ఏఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి పివి రమణ పట్టణ సహాయ కార్యదర్శి నరసింహ కార్యవర్గ సభ్యులు పెంచలయ్య నాగేష్ నాయకులు మునిరత్నం,రమణ పాల్గొన్నారు

## డిసెంబర్ 4 నుంచి సమావేశాలు!?

తెలంగాన వీన, న్యూఢల్లీ : : పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభ తేదీలపై స్తబ్దత వీడిరది. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్న మరసటి రోజు డిసెంబర్ 4 నుంచి సమావేశాలు మొదలుకానున్నాయని సమాచారం. డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయని తెలుస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి డిసెంబర్ 2న అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి.ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. నిజానికి పార్లమెంట్ సెషన్ ప్రారంభానికి ఒక రోజు డిసెంబర్ 3నే అఖిలపక్ష సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ అదే రోజున 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఉండడంతో డిసెంబర్ 2న సమావేశమవనున్నారు.కీలక బిల్లుల ఆమోదింపజేసుకోవాలని చూస్తున్న ఎన్డీఏ సర్కార్‌పై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపించవచ్చనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.హోమ్‌పై స్టాండిరగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఆమోదించినందున, ఐపీసీ,సీఆర్‌పీసీ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో మూడు కీలక బిల్లులను ఈ సెషన్ లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంటులో పెండిరగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కారణంగా పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ఈ బిల్లుకి ఆమోదం లభించలేదు. ఈ బిల్లు కేబినెట్ హోదాతో సమానంగా అఇఅ, ఇఅల హోదాను మార్చాలని సూచిస్తోంది.









## 'హరోం హర' పవర్ ఆఫ్
# సుబ్రమణ్యం టీజర్

హీరో సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం 'హరోం హర'. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్ సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభాస్, మమ్ముట్టి, టైగర్ ష్రాఫ్, విజయ్ సేతుపతి, కిచ్చా సుదీప్‌లు 'పవర్ ఆఫ్ సుబ్రమణ్యం పేరుతో తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో 'హరోం హర' టీజర్‌ను లాంచ్ చేశారు.హీరోని పోలీసులు అరెస్టు చేయడంతో టీజర్ ప్రారంభమవుతుంది. అతని మద్దతుదారులు వారిని ఆపడానికి ప్రయత్నిస్తారు. సుబ్రమణ్యంగా సుధీర్ బాబు సాధారణ వ్యక్తి, కానీ పరిస్థితులు అతన్ని హింసాత్మక మార్గంలో నడపవలసి వస్తుంది. కథాంశాన్ని రివిల్ చేయకుండా, అన్ని ప్రధాన పాత్రలను, సినిమా ప్రిమైజ్ ని ఆకట్టుకునేలా అద్భుతంగా టీజర్ ప్రెజెంట్ చేసింది.టీజర్ ని చాలా ఇంటెన్స్, ఎనర్జీతో కూడిన అంశాలతో అద్భుతంగా కట్ చేశారు. యుద్ధభూమిలో మనుగడ సాగించడానికి, విజయం సాధించడానికి ధైర్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని టీజర్ చూస్తోంది. దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఓ పల్లెటూరి కథను ఎంచుకుని, దాన్ని అత్యంత అద్భుతంగా అందించాడు. ఈ యాక్షన్ ప్యాక్డ్ సెటప్‌కి డైలాగ్‌లు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి.

సాధారణ వ్యక్తి నుంచి శక్తివంతమైన వ్యక్తిగా ఎదిగే సుబ్రమణ్యం పాత్రను అద్భుతంగా పోషించారు సుధీర్ బాబు. తన పాత్రలో చాలా లేయర్స్ వున్నాయి. పవర్ ఫుల్ రోల్, సరికొత్త మేకోవర్ లో సుధీర్ బాబు ప్రేక్షకులని కట్టిపడేశారు. కుప్పం నేపథ్యంలో సాగే కథ కావడంతో రాయలసీమ స్లాంగ్‌లో పలికిన డైలాగులు ఆకట్టుకున్నాయి. సునీల్ తన ప్రెజన్స్ తో అలరించాడు, మాళవిక శర్మ హీరోయిన్ గా ఆకట్టుకుంది. లక్కీ లక్ష్మణ్, రవి కాలే , అర్జున్ గౌడ ముఖ్యమైన పాత్రలు పోషించి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. సినిమాటోగ్రాఫర్ అరవింద్ విశ్వనాథన్ ఫ్రేమ్‌లను లార్జర్`దాన్`లైఫ్ గా చిత్రీకరించారు. క్రేజీ యాక్షన్ బ్లాక్‌లలో తన నైపుణ్యాలన్ని చూపించారు. చైతన్ భరద్వాజ్ అందించిన బ్యాగ్రౌండ్ స్కోర్ టీజర్ గ్రాండియర్ ని పెంచుతుంది. ప్రొడక్షన్ డిజైన్ అద్భుతంగా వుంది. 2024 ప్రారంభంలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో విడుదల కానున్న ప్రాజెక్ట్ పై ఈ టీజర్ చాలా ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేసింది.



# 'డెవిల్''దిస్ ఈజ్ లేడీ రోజ్...' సాంగ్ రిలీజ్

వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. టైటిల్, ట్యాగ్ లైన్ చూస్తుంటే సినిమాలో కళ్యాణ్ రామ్ పాత్ర ఎలా ఉంటుందనే క్యూరియాసిటీ అందరిలోనూ పెరుగుతుంది. ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా డైరెక్ట్ చేస్తున్నారు.రీసెంట్‌గా రిలీజైన 'డెవిల్' మూవీ టీజర్, 'మాయ చేశావే..' సాంగ్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ ఈ సినిమా నుంచి 'దిస్ ఈజ్ లేడీ రోజ్..' అనే లిరికల్ వీడియోను సెకండ్ సాంగ్‌గా రిలీజ్ చేశారు. ఈ పాటను 'జవాన్' చిత్రంలో టైటిల్ ట్రాక్‌తో ఆకట్టుకున్న లేటెస్ట్ సింగింగ్ సెన్సేషన్ రాజకుమారి పాడటం విశేషం. ఆమె ఎనర్జిటిక్ వాయిస్ పాటకు మరింత ఎట్రాక్షన్‌గా మారింది.హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహించిన డెవిల్ సినిమాలో 'దిస్ ఈజ్ లేడీ రోజ్..' పాటకు శ్రీహర్ష ఇమాని సాహిత్యాన్ని అందించగా రాజకుమార్ ఆలపించారు. బాలీవుడ్ బ్యూటీ ఎల్నాజ్ నౌరోజీ ఈ పాటలో అప్పియరెన్స్, డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటలో నందమూరి కళ్యాణ్ రామ్ తెలుపు రంగు సూట్ డ్రెస్‌లో ఆకట్టుకుంటున్నారు. ఈ సాంగ్ థియేటర్స్‌లో ఆడియెన్స్‌కి కళ్లకు విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను రూపొందిస్తోంది. శ్రీకాంత్ విస్సా ఈ చిత్రానికి మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడఓన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

## ఆర్య'లో హీరోయిన్ గా నేను చేయవలసింది:
# 'జై' సినిమా హీరోయిన్



**చాలాకాలం క్రితం తేజ నుంచి వచ్చిన 'జై' సినిమా ఆ సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైన సంతోషి**

'జై' సెట్ లో అలా జరిగేదని వెల్లడి అందుకే ఎక్కువ సినిమాలు చేయలేదని వ్యాఖ్య

తేజ దర్శకత్వంలో వచ్చిన ప్రేమకథా చిత్రాలలో 'జై' ఒకటి. తెలుగు తెరకి ఆయన పరిచయం చేసిన కథానాయికలలో సంతోషి ఒకరు. 'జై' తరువాత ఆమె తెలుగులో మూడు నాలుగు సినిమాలు మాత్రమే చేసింది. 2007 తరువాత ఆమె తెలుగు తెరపై కనిపించలేదు. శివ శ్రీకర ప్రసాద్ ను ఆమె వివాహం చేసుకుంది. అతను సీనియర్ ఆర్టిస్ట్ ప్రసాద్ బాబు తనయుడే.తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ .. "మా నాన్నగారిది విజయవాడ .. నేను పుట్టి పెరిగిందంతా చెన్నైలోనే. తేజ గారి దర్శకత్వంలోనే తెలుగులో ఫస్టు మూవీగా 'జై' చేశాను. అయితే అదే సమయంలో 'ఆర్య' సినిమా చేసే ఛాన్స్ కూడా వచ్చింది. దిల్ రాజు గారు వచ్చి .. తేజగారితో మాట్లాడారు. అయితే 'జై' సినిమాలోని పాత్రకి నేను కరెక్టు అని తేజ గారు అన్నారు. అందువలన 'ఆర్య' చేయలేకపోయాను" అని అన్నారు. "తేజగారికి నాపై కోపం వస్తే అక్కడే ఉన్న మా మదర్ ను పిలిచి అసహనాన్ని ప్రదర్శించేవారు. దాంతో మా మదర్ అందరి ముందూ నన్ను తిట్టేసేది. కెరియర్ పరంగా ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో నాకు సరైన గైడెన్స్ లభించలేదు. అందువలన నేను ఎక్కువ సినిమాలు చేయ లేకపోయాను" అని చెప్పారు.

# నిథిన్ 'ఎక్స్ ట్రా - ఆర్డినరీ మేన్' ట్రైలర్ రిలీజ్

నితిన్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో 'ఎక్స్ ట్రా – ఆర్డినరీ మేన్' సినిమా రూపొందింది. నితిన్ అభిమానులంతా ఈ సినిమా కోసమే వెయిట్ చేస్తున్నారు. ఆయన సొంత బ్యానర్ పై ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాలో నితిన్ జూనియర్ ఆర్టిస్టుగా కనిపించనున్నాడు. దర్శకుడిగా వక్కంతం వంశీకి ఇది రెండో సినిమా. డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఆయన ఈ కంటెంట్ ను రెడీ చేసుకున్నాడు. డిసెంబర్ 8వ తేదీన ఈ సినిమాను విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. అందులో భాగంగానే కొంతసేపటి క్రితం ట్రైలర్ ను రిలీజ్ చేశారు. కామెడీ .. యాక్షన్ ప్రధానమైన సీన్స్ పై కట్ చేసిన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. హారిస్ జైరాజ్ ఈ సినిమాకి సంగీతాన్ని అందించాడు. నితిన్ సరసన నాయికగా ఈ సినిమాలో శ్రీలీల అలరించనుంది. కొంతకాలంగా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్ కి ఈ సినిమా హిట్ ఇస్తుందేమో చూడాలి. ఇక 'స్కంద' .. 'ఆదికేశవ' ఆశించిన సక్సెస్ ను అందుకోలేకపోయిన శ్రీలీలకి కూడా హిట్ చాలా అవసరమే.




'భగవంత్ కేసరి'కి భారీగా లాభాలు ..

# ఖరీదైన కారును గిఫ్టుగా అందుకున్న అనిల్ రావిపూడి!

టాలీవుడ్ లో టాప్ డైరెక్టర్స్ జాబితాలో ఉన్నవారిలో ఇంతవరకూ ఒక్క ఫ్లాప్ కూడా లేకుండా ముందుకు వెళుతున్నవారు చాలా తక్కువ మంది ఉన్నారు. అలాంటివారి జాబితాలో అనిల్ రావిపూడి ఒకరుగా కనిపిస్తాడు. 'పటాస్' నుంచి మొదలైన ఆయన కెరియర్ 'భగవంత్ కేసరి' వరకూ వచ్చింది. అనిల్ రావిపూడి ఇంతవరకూ తెరకెక్కించిన సినిమాలలో, ఒకదానికి మించి మరొకటి హిట్ అవుతూ ఉండటం విశేషం. వసూళ్ల విషయంలోను ఆయన ఇదే పద్ధతిని కొనసాగిస్తున్నాడు. ఇటీవల బాలకృష్ణతో ఆయన చేసిన 'భగవంత్ కేసరి' .. రికార్డు స్థాయి వసూళ్లను తెచ్చిపెట్టింది. బాలకృష్ణకి హ్యాట్రిక్ హిట్ ను కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నిర్మాతలు షైన్ స్క్రీన్స్ బ్యానర్ వారు, దర్శకుడు అనిల్ రావిపూడికి ఖరీదైన ఒక టయోటా కారును కానుకగా అందజేశారు. అందుకు సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో ఇప్పుడు షికారు చేస్తోంది. మొత్తానికి అనిల్ రావిపూడికి 'భగవంత్ కేసరి' భారీ కానుకని ముట్టజెప్పాదన్నమాట. ప్రస్తుతం ఈ సినిమా ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై దూసుకుపోతున్న సంగతి తెలిసిందే.



## ఈ విషయం చెప్పడానికి
# నేను సిగ్గుపడడం లేదు: కోహ్లీ

**ఐపీఎల్ లో మొదటి నుంచి ఆర్సీబీతో కొనసాగుతున్న కోహ్లీ**
**ఓ దశలో ఆర్సీబీని వదిలి వెళ్లడంపై ఆలోచించానని వెల్లడి**
**కొన్ని ఫ్రాంచైజీలు తనను సంప్రదించాయని వివరణ**
**కానీ ఆ ఫ్రాంచైజీలు తాను కష్టకాలంలో ఉన్నప్పుడు మద్దతు ఇవ్వలేదని వ్యాఖ్యలు**

ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో విరాట్ కోహ్లీది విడదీయరాని అనుబంధం. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు కోహ్లీ ఆర్సీబీతోనే కొనసాగుతున్నాడు. అయితే ఓ దశలో తాను బెంగళూరు జట్టును వదిలి మరో ఫ్రాంచైజీకి వెళ్లే ఆలోచన కూడా చేశానని, ఆ విషయం చెప్పడానికి తాను సిగ్గుపడడంలేదని కోహ్లీ వెల్లడించాడు.
2022 సీజన్ లో తనను కూడా వేలంలో ఉంచేందుకు చాలా ప్రయత్నాలు జరిగాయని, కొన్ని ఫ్రాంచైజీలు తనను సంప్రదించాయని వివరించాడు. కానీ, తాను ఆర్సీబీలోనే ఉండాలని నిశ్చయించుకున్నానని స్పష్టం చేశాడు. కష్టకాలంలో తనకు మద్దతుగా నిలిచిన ఫ్రాంచైజీ ఆర్సీబీ అని, అందుకే అనేక అవకాశాల వచ్చినప్పటికీ తాను ఆ జట్టుతోనే కొనసాగడం వైపే మొగ్గు చూపానని తెలిపాడు. తనను సంప్రదించిన ఫ్రాంచైజీలు తాను కష్టకాలంలో ఉన్నప్పుడు మద్దతుగా నిలవలేదని, ఆ సమయంలో ఆర్సీబీ తనపై చూపించిన విశ్వాసం మరువలేనని కోహ్లీ పేర్కొన్నాడు.
"బెంగళూరు తరఫున నేను ఒక్క ఐపీఎల్ ట్రోఫీ కూడా గెలవలేదు. ట్రోఫీ గెలిచే అవకాశం ఉన్న మరో ఫ్రాంచైజీలో చేరడం కంటే నన్ను నమ్మే ఫ్రాంచైజీలో ఉండడమే ధర్మం అని భావించాను. కొందరు ట్రోఫీలు గెలిచి ఉండొచ్చు. కానీ ఓ గదిలో ఉన్నప్పుడు మిమ్మల్ని ఎవరూ ఐపీఎల్ చాంపియన్ అని, వరల్డ్ కప్ చాంపియన్ అని పిలవరు. మీరు మంచి వ్యక్తా, కాదా అనేది చూస్తారు. మీరు మంచి వాళ్లయితే ప్రజలు మిమ్మల్ని గౌరవిస్తారు, మీరు చెడ్డ వ్యక్తి అయితే మిమ్మల్ని దూరంగా ఉంచుతారు.... జీవితం అంటే ఇలాగే ఉంటుందని నేను నమ్ముతాను" అని కోహ్లీ వివరించాడు.




గుజరాత్ టైటాన్స్ అట్టిపెట్టుకున్నప్పటికీ పాండ్యాను ముంబై ఇండియన్స్
## ఎలా దక్కించుకుంది?

**'ఆల్ క్యాష్ డీల్'లో భాగంగా దక్కించుకున్న ముంబై**
**రిటెన్సన్ గడువు ముగిసినా డిసెంబర్ 12 వరకు ఆటగాళ్ల కొనుగోలుకు అవకాశం**
**చెల్లుబాటు కానున్న జట్ల మధ్య ఆటగాళ్ల ట్రేడింగ్**
**ఈ మార్గంలోనే పాండ్యా దక్కించుకున్న ముంబై ఫ్రాంచైజీ**

టీమిండియా స్టార్ ఆల్-రౌండర్ హార్ధిక్ పాండ్యా ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ తరఫున ఆడడం ఖరారైంది. పాండ్యాను గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ విజయవంతంగా దక్కించుకుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే ఆదివారం గుజరాత్ టైటాన్స్ ప్రకటించిన అట్టిపెట్టుకున్న ఆటగాళ్ల (రిటెన్సన్ ప్లేయర్స్) జాబితాలో హార్ధిక్ పేరు కనిపించింది. అయినప్పటికీ అతడిని ముంబై ఇండియన్స్ ఏవిధంగా దక్కించుకుందనే వార్త అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముంబై ఏవిధంగా దక్కించుకుందనేది ఆసక్తికరంగా మారింది.
'ఆల్ క్యాష్ డీల్'లో భాగంగా గుజరాత్ టైటాన్స్ నుంచి పాండ్యాను ముంబై కొనుగోలు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటెన్సన్ గడువు నవంబర్ 26న ముగిసినప్పటికీ డిసెంబర్ 12 వరకు ఆటగాళ్లను కొనుగోలు చేసే వీలుంటుంది. ఈ మార్గంలోనే పాండ్యాను ముంబై దక్కించుకుంది. ఈ ప్రక్రియలో రెండు జట్ల మధ్య నగదు ఒప్పందం జరుగుతుంది. జట్ల మధ్య ఆటగాళ్లకు సంబంధించిన లావాదేవీలు చెల్లుబాటు అవుతాయి. ఇదిలావుండగా హార్ధిక్ పాండ్యా ముంబైకి ఆడబోతున్నాడని ముందు నుంచే రిపోర్టులు వెలువడ్డాయి. గుజరాత్ టైటాన్స్ రిటెన్సన్ ప్లేయర్ల జాబితాలో పాండ్యా పేరు కనిపించడంతో ఇవన్నీ ఊహాగానాలేనని క్రికెట్ ఫ్యాన్స్ అనుకున్నారు. కానీ అందరినీ ఆశ్చర్యపరుస్తూ పాండ్యాను ముంబై దక్కించుకుందని తర్వాత వెల్లడైంది. కాగా హార్ధిక్ పాండ్యా 2022, 2023 సీజన్లలో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. తొలి సీజన్‌లోనే గుజరాత్‌ను టైటిల్ విజేతగా నిలపడంతో కీలక పాత్ర పోషించాడు. ఇక ఐపీఎల్ 2023 సీజన్‌లో కూడా ఆ జట్టు ఫైనల్‌కు వచ్చి ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఫైనల్‌కు వారిని నడిపించాడు, అక్కడ వారు చెన్నె సూపర్ కింగ్స్‌తో ఓడిపోయారు. కాగా ఐపీఎల్ 2024 మినీ వేలం డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా జరగనుంది.



## గుజరాత్ టైటాన్స్‌ను వీడిపోతుండడం పట్ల
# హార్ధిక్ పాండ్యా స్పందన



**ఐపీఎల్ లో అతి పెద్ద ఆటగాళ్ల బదిలీ ఒప్పందం**
**హార్ధిక్ పాండ్యాను కొనుగోలు చేసిన ముంబయి ఇండియన్స్**
**గుజరాత్ టైటాన్స్ భారీ మొత్తానికి డీల్**
**టైటాన్స్ యాజమాన్యానికి, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపిన పాండ్యా**

స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఐపీఎల్ లో మళ్లీ పాతగూటికి చేరిన సంగతి తెలిసిందే. గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను ముంబయి ఇండియన్స్ భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో, గుజరాత్ టైటాన్స్ ను వీడి వెళ్లిపోతుండడం పట్ల హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలో ప్రకటన చేశాడు. "గుజరాత్ టైటాన్స్ యాజమాన్యానికి, జట్టుకు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గుజరాత్ టైటాన్స్ జట్టులో ఓ సభ్యుడి గా ఉండడం, జట్టుకు నాయకత్వం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తాను. నన్ను, నా కుటుంబాన్ని విశేషంగా ఆదరించారు, అభిమానించారు. ఓ ఆటగాడిగా, ఓ వ్యక్తిగా నాకు ఎంతో ప్రోత్సాహం అందించారు. గుజరాత్ టైటాన్స్ తో నా అనుభవాలు, స్మృతులకు నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉంటుంది. చిరస్మరణీయ ప్రస్థానాన్ని అందించినందుకు కృతజ్ఞతలు" అంటూ హార్దిక్ పాండ్యా వివరించాడు. 7 సీజన్ల పాటు ముంబయి ఇండియన్స్ కు ఆడిన హార్దిక్ పాండ్యా 2022లో గుజరాత్ టైటాన్స్ కు వెళ్లాడు. పాండ్యా కెప్టెన్సీలో ఆడిన తొలి సీజన్ లోనే గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ విజేతగా నిలిచింది. దాంతో హార్దిక్ పాండ్యా పేరు మార్మోగిపోయింది. ఆ తర్వాతి సీజన్ లోనూ గుజరాత్ టైటాన్స్ ఫైనల్ చేరింది. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిపోయి రన్నరప్ గా నిలిచింది. అయితే, గత కొన్ని సీజన్లుగా ఆశించిన మేర రాణించలేకపోతున్న ముంబయి ఇండియన్స్ హార్దిక్ పాండ్యాపై కన్నేసింది. ఈ క్రమంలోనే గుజరాత్ టైటాన్స్ కు భారీ మొత్తం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిసింది.

బ్యాట్‌పై పాలస్తీనా జెండాను ప్రదర్శించిన పాక్ క్రికెటర్..
## మ్యాచ్ ఫీజులో
# 50 శాతం జరిమానా

**కరాచీలో జరుగుతున్న నేషనల్ టీ20 కప్‌లో ఘటన**
**రిఫరీ హెచ్చరించినా పట్టించుకోని ఆజంఖాన్**
**గత రెండు మ్యాచుల్లోనూ అదే పనిచేసిన క్రికెటర్**

పాకిస్థాన్ వికెట్ కీపర్ బ్యాటర్ ఆజంఖాన్‌కు మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత పడింది. కరాచీలో జరుగుతున్న నేషనల్ టీ20 కప్‌లో క్లాథింగ్, ఎక్విప్‌మెంట్ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పీసీబీ ఈ జరిమానా విధించింది. ఆజం తన బ్యాట్‌పై పాలస్తీనా జెండాను ప్రదర్శించడమే ఇందుకు కారణం. కరాచీ వైట్స్-లాహోర్ బ్లూస్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. తనకు జరిమానా విధించడంపై ఆజంఖాన్ వివరణ ఇస్తూ.. తన బ్యాట్లు అన్నింటిపైనా అలాంటి స్టిక్కర్లే ఉంటాయని అధికారులకు తెలిపాడు.
మ్యాచ్ ఫీజులో కోత విధించడానికి ముందే బ్యాట్‌పై అలాంటి ప్రదర్శన చేయొద్దని, అది ఐసీసీ ఆమోదించని లోగో (పాలస్తానా జెండా) అని ఆజంను రిఫరీ హెచ్చరించాడు. ఈ మ్యాచే కాదు.. ఇంతకుముందటి రెండు మ్యాచుల్లోనూ అదే స్టిక్కర్‌ను ఆజం ఉపయోగించినట్టు తెలుస్తోంది. అయితే, అప్పుడు మాత్రం అతడికి అధికారుల నుంచి ఎలాంటి హెచ్చరికలు రాలేదు. ఐసీసీ నిబంధనల క్లాథింగ్, ఎక్విప్‌మెంట్ రెగ్యులేషన్ ప్రకారం.. ఆటగాళ్లు రాజకీయ, మతపరమైన, జాతి వివక్షకు సంబంధించిన కార్యకలాపాలు, కారణాలను ప్రదర్శించడం నిషిద్ధం.



## ముంబైకి వెళ్లిపోయిన పాండ్యా..
# శుభ్‌మన్‌గిల్‌కు భలే చాన్స్!

**క్యాష్ డీల్‌లో భాగంగా పాండ్యాను దక్కించుకున్న ముంబై ఇండియన్స్**
**శుభమన్ గిల్‌కు పగ్గాలు అందించే యోచనలో గుజరాత్ ఫ్రాంచైజీ**
**వార్తలపై స్పందించని టైటాన్స్ జట్టు**

ఐపీఎల్‌లో రెండేళ్లుగా గుజరాత్ టైటాన్స్ జట్టుకు స్కిప్పర్‌గా వ్యవహరిస్తున్న హార్దిక్ పాండ్యా ఓసారి ట్రోఫీ కూడా అందించిపెట్టాడు. ఆదివారం నాటి ట్రేడింగ్‌లో పాండ్యాను ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. కెప్టెన్ వెళ్లిపోవడంతో ఆ జట్టును నడిపించేదెవరన్న దానిపై సస్పెన్స్ దాదాపు వీడింది. టీమిండియా బ్యాటర్ శుభమన్ గిల్ గుజరాత్‌కు స్కిప్పర్‌గా వ్యవహరించే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి గుజరాత్ రిటెన్షన్ జాబితాలో హార్దిక్ పేరు ఉన్నప్పటికీ అనూహ్యంగా నగదు ఒప్పందంలో భాగంగా పాండ్యాను ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో గుజరాత్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేపట్టబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో అటు ఫ్రాంచైజీ నుంచి కానీ, ఇటు గిల్ నుంచి ఎలాంటి ప్రకటన లేదు.




## భారత్ ప్రపంచకప్ చేజార్చుకోడానికి
# కారణం ఇదే: అంబటి రాయుడు

**పిచ్ నెమ్మదిగా ఉండటం భారత్ ఓటమికి కారణమన్న అంబటి రాయుడు**
**పరిమిత ఓవర్ల మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌కు సమానంగా అనుకూలించే పిచ్ ఉండాలని వ్యాఖ్య**
**టాస్‌కు ప్రాధాన్యం ఉండకూడదని స్పష్టీకరణ**

వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారత్ ఓటమికి పిచ్ నెమ్మదిగా ఉండటమే కారణమని టీమిండియా మాజీ బ్యాటర్ అంబటి రాయుడు అభిప్రాయపడ్డాడు. ''ప్రపంచకప్ ఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా ఆడిన పిచ్ చాలా నెమ్మదిగా ఉంది. పిచ్ ఇలా తయారు చేయాలన్న ఆలోచన ఎవరిదో నాకు తెలియదు. బ్యాటింగ్, బౌలింగ్‌కు సమానంగా అనుకూలించే పిచ్ తయారు చేయాల్సింది. ఎందుకంటే ఆసిస్‌తో పోలిస్తే భారత్ చాలా బలంగా ఉంది. కానీ తుది పోరులో మాత్రం అంచనాలకు తగ్గట్టుగా రాణించలేదు. ఏ జట్టునైనా ఓడించగలిగే సత్తా భారత్‌కు ఉంది. పరిమిత ఓవర్ల మ్యాచ్‌లో పిచ్ తొలి నుంచి ఆఖరి దాకా ఒకేవిధంగా ఉండటమే మంచిది. టాస్‌కు ప్రాధాన్యం ఉండకూడదు. ఫైనల్లో పిచ్‌ను ప్రణాళిక ప్రకారమే ఇలా చేసి ఉంటే అది తెలివి తక్కువతనమే'' అని అంబటి రాయుడు అభిప్రాయపడ్డాడు.




ఛేదనలో ఆసీస్ విఫలం...
## రెండో టీ20లోనూ
# టీమిండియానే విన్నర్

**టీమిండియా, ఆసీస్ జట్ల మధ్య రెండో టీ20**
**44 పరుగులతో విజయం సాధించిన టీమిండియా**
**చెరో 3 వికెట్లతో రాణించిన రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్ కృష్ణ**
**సిరీస్ లో 2-0తో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా**




సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా రెండో టీ20 మ్యాచ్ లోనూ సత్తా చాటింది. ఆస్ట్రేలియాను 44 పరుగుల తేడాతో ఓడించింది. తిరువనంతపురంలో జరిగిన ఈ పోరులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 235 పరుగులు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లకు 191 పరుగులు మాత్రమే చేసి పరాజయం చవిచూసింది. టీమిండియా బౌలర్లు రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 3 వికెట్లతో ఆసీస్ ను దెబ్బతీశారు. అర్షదీప్ సింగ్ 1, అక్షర్ పటేల్ 1, ముఖేశ్ కుమార్ 1 వికెట్ తీశారు. ఆసీస్ జట్టులో మార్కస్ స్టొయినిస్ చేసిన 45 పరుగులే అత్యధికం. టిమ్ డేవిడ్ 37, స్టీవ్ స్మిత్ 19, మాథ్యూ షార్ట్ 19 పరుగులు చేశారు. తొలి టీ20లో సెంచరీ చేసిన జోష్ ఇంగ్లిస్ నేటి మ్యాచ్ లో 2 పరుగులకే అవుటయ్యాడు. ఆఖర్లో ఆసీస్ కెప్టెన్ మాథ్యూ వేడ్ (23 బంతుల్లో 42 నాటౌట్) దూకుడుగా ఆడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఈ విజయంతో టీమిండియా 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య మూడో టీ20 మ్యాచ్ ఈ నెల 28న గువాహటిలో జరగనుంది



మతతత్వ బిజెపి, వారంటీలు లేని గ్యారెంటీలతో ప్రజలను గందరగోళానికి గురి చేసే కాంగ్రెస్ పార్టీలకు

# కుత్బుల్లాపూర్ లో చోటు లేదు

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



తెలంగాణ వీణా, దుండిగల్ : ఈరోజు జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడా మేస్త్రి నగర్ అక్సా మసీద్ ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు 125 – గాజులరామారం డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గఫ్ఫర్ మరియు వారి మిత్రబృందంలోని సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర ఏళ్లలో శాంతిభద్రతలకు ఏ ఒక్క ఆస్థానం లేకుండా అభివృద్ధి – సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్నామని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ పగటివేషగాళ్ళల ప్రజల్లో తిరుగుతున్నారన్నారు. అభివృద్ధిని మరిచి విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు కుత్బుల్లాపూర్ లో చోటు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : అజ్జు, వసీం, అర్షద్, ఫెరోజ్, ఇద్రిఫ్, జహీర్, సమీర్, మొయిజ్, సమి లతో పాటు 50 మంది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో– ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, బిఆర్ఎస్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ ఖాన్ సాబ్, మాజీ కౌన్సిలర్ బొప్పా రంగారావు, అబ్దుల్ ఖాదీర్, డాక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ గెలుపుకు దోహదపడతాయి

**మర్రి రాజశేఖర్ రెడ్డి**




తెలంగాణవీణ, మల్కాజిగిరి ; కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీర్ఎస్ పార్టీ గెలుపుకు దోహదపడతాయని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేత రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మరి రాజశేఖర్ రెడ్డి తో పాటు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ , సర్కిల్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్ జితేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో దీర్ఘకాలిక సమస్యలతో పాటు ఆర్ యు బి మౌలాలి కమాన్ ముంపు నివారణ ప్రతి కాలనీలో మౌలిక వసతులు మంచినీటి సమస్య పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో డబ్బు పంచుతూ

# దొరికిపోయిన మల్లా రెడ్డి కళాశాల సిబ్బంది

తెలంగాణవీణ , మెడ్చల్ ప్రతినిధి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో డబ్బులు పంచుతూ మల్లారెడ్డి కళాశాల సిబ్బంది, విద్యార్థులను కాంగ్రెస్ నేతలు పట్టుకున్నారు . వివరాల్లోకి వెళ్ళితే మేడిపల్లి మండలం పిర్జాదిగూడ బోడుప్పల్ కమాన్ వద్ద మల్లారెడ్డికె ఓటు వేస్తామని బైబిల్‌పై ప్రమాణం చేయిస్తు ఓటర్లకు డబ్బు పంచుతూన్నా మల్లారెడ్డి కళాశాల సిబ్బంది విద్యార్థులను కాంగ్రెస్ నాయకులు పట్టుకుని అధికారులకు అప్పగించారు. ఓటమి భయంతోని ఓట్లకు డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికిపోయరని తెలిపారు. నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెటెందుకు విచ్చలవిడిగా డబ్బుల పంపకానికి మంత్రి మల్లారెడ్డి తేరలేపారని అరోపించారు .




# కేసీఆర్ మళ్లీ గెలిస్తే రాహుల్ బాబాను ప్రధాని చేసేందుకు ప్రయత్నిస్తాడు: అమిత్ షా

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో కేసీఆర్ మరోసారి గెలిస్తే కాంగ్రెస్ నేత రాహుల్ బాబాను ప్రధానిని చేసేందుకు ప్రయత్నిస్తాడని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎద్దేవా చేశారు. సోమవారం మంచిర్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతో కేసీఆర్ కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి కేసీఆర్‌ను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. బీజేపీ రావాలని ఆశిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కేసీఆర్‌కు వేసినట్లే అన్నారు. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కేసీఆర్ కొనుగోలు చేశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఆయనకు అమ్ముడుపోతారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని కేసీఆర్ భావిస్తున్నారని, కానీ ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా రాహుల్ గాంధీ ప్రభుత్వం రాదని చురకలు అంటించారు. మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి భయపడే కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కాంగ్రెస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి భయపడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు ఇచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్లను తాము బీసీలకు ఇస్తామని హామీ ఇచ్చారు. మాదిగల సంక్షేమం కోసం ఎస్సీ వర్గీకరణ చేయబోతున్నామన్నారు. బీజేపీ గెలవగానే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తుందని పునరుద్ఘాటించారు. బీజేపీని ఈ ఎన్నికల్లో గెలిపిస్తే సింగరేణి కార్మికులకు ఆదాయపన్ను మాఫీ చేస్తామని ప్రకటించారు.











# బర్రెలక్కకు అనూహ్యంగా మద్దతు

తెలంగాణ వీణ, మహబూబ్ నగర్ : ల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క శిరీషకు అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి ఇప్పటికే బర్రెలక్క చాలా ఫేమస్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో ఒంటరి పోరు చేస్తున్న బర్రెలక్కకు స్థానికంగా మద్దతు లభించడంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బర్రెలక్కకు రోజు రోజుకు ఆదరణ పెరగుతుండటంతో ప్రత్యర్థి వర్గాల తట్టుకోలేక దాడి కూడా జరిగింది. దీంతో బర్రెలక్క తనకు రక్షణ కల్పించాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు శిరీషకు 2G2 సెక్యూరిటీ కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశాలిచ్చింది. దీంతో నిర్విరామంగా నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ.. తన మాటలతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు.అయితే తనపై దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ బర్రెలక్క కన్నీటి పర్యంతమయ్యారు. దాడి తర్వాత బర్రెలక్కకు నియోజకవర్గం దాటి రాష్ట్రం, దేశం నలుమూల నుంచి మద్దతు పెరుగుతూ వచ్చింది. ఇందులో సామాన్య ప్రజలతో పాటు మేధావులు, సెలబ్రిటీ, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు కూడా ఉన్నారు.సెన్సేషన్‌గా మారిన బర్రెలక్కకు తాజాగా వివాదాస్పద దర్శకులు రాంగోపాల్ వర్మ సైతం అండగా నిలిచారు. సోషల్ మీడియా వేదికగా బర్రెలక్కను నేటి తరం మహాత్మా గాంధీతో పోల్చారు రాంగోపాల్ వర్మ. అన్యాయానికి వ్యతిరేకంగా గాంధీజీ మొదలుపెట్టిన సత్యాగ్రహ ఉద్యమాన్ని, బర్రెలక్క ఉద్యమం రెండు ఒకేలా ఉన్నాయని ఆర్జీవీ ట్వీట్ చేశారు. ఖీఉప నే కాదు సినిమా ఇండస్ట్రీలో ఉన్న ఇతరులు కూడా మద్దతు తెలుపుతున్నారు.తెలంగాణ ఎన్నికల్లో కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కను గెలిపించి భారత రాజ్యాంగానికి వన్నె తేవాలని సీబీఐ మాజీ డైరక్టర్ జేడీ లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను పక్కకు తప్పించి, బర్రెలక్కకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రజాస్వామ్యంలో కుటుంబ పాలన, వ్యక్తి పూజలు రాచరికానికి దారితీస్తాయని తెలిపారు. మనకోసం మనం రాసుకు న్న రాజ్యాన్ని పరిరక్షించాలంటే, ఎన్నికల్లో డబ్బున్న వారికి కాదు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సామాన్య యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందు కే తాను కొల్లాపూర్ బర్రెలక్క కోసం ప్రచారం చేశానని తెలిపారు. ఎన్నికలు సమీపించిన దృష్ట్యా ఇప్పటికైనా ప్రధాన పార్టీలు తమ కార్యకర్తలతో బర్రెలక్క విజయానికి కృషి చేయాలని జేడీ పిలుపునిచ్చారు.



బర్రెలక్క కోసం కొల్లాపూర్ లో ప్రచారం చేస్తున్న జేడీ లక్ష్మీనారాయణ

**ఎవరీ బర్రెలక్క**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కు చెందిన కర్నె శిరీష తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ కాకపోవడంపై ప్రశ్నిస్తూ అప్పట్లో సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. నోటిఫికేషన్లు రాక తాను బర్రెలు కాసుకుంటున్నట్లు అందులో చెప్పారు. దీంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో ఆమె పాపులర్ అయి ఫాలోయర్లు పెరిగారు. అప్పటి నుంచి బర్రెలక్కగా పేరొందారు. తాజాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమె స్వతంత్ర అభ్యర్థిగా కొల్లాపూర్ నుంచి బరిలో నిలిచారు. తాను గెలిస్తే నిరుద్యోగులు, ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావిస్తానని హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆమెకు పలువురు ప్రముఖుల నుంచి కూడా మద్దతు లభించింది. సోషల్ మీడియాలోనూ ఆమెకు ఓటేసి గెలిపించాలని కొందరు నెటిజన్లు హోరెత్తిస్తున్నారు. అయితే, ఇటీవల పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె తమ్ముడిపై కూడా దాడి చేశారు. దీంతో తనకు 2G2 భద్రత కల్పించాలని హైకోర్టును ఆశ్రయించారు. ఆమెకు మద్దతుగా అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం నాయకులు కావేట శ్రీనివాసరావు, కరణం రాజేశ్, ఆదిత్య సైతం అండగా నిలిచారు. ఆమె పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఆమెకు భద్రత కల్పించాలని పోలీస్ శాఖను ఆదేశించింది. ఆమె ఓ గన్ మెన్ ఉండాలని స్పష్టం చేసింది. కేవలం గుర్తింపు ఉన్న పార్టీలకు మాత్రమే భద్రత కల్పించడం సరికాదని, ముప్పు ఉన్న ప్రతి అభ్యర్థికి సెక్యురిటీ ఇవ్వాలని హైకోర్టు నిర్దేశించింది. ఈ క్రమంలో ఆమెకు భద్రత కల్పించారు. అన్ని వర్గాలు బర్రెలక్క శిరీష వెన్నంటి నిలుస్తున్నాయి. ప్రాంతాలతో సంబంధం లేకుండా ఆమె కోసం మద్దతు ప్రకటిస్తున్నారు. నిరుద్యోగులకు ప్రతినిధిగా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో నిల్చున్న ఆమెకు తాజాగా తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సీనియర్ ఆర్టిస్ట్ సీవీఎల్ నరసింహారావు ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు. 'మా రక్ష' బర్రెలక్కకు బేషరతుగా మద్దతు ప్రకటిస్తోందని ఆ పోస్టులో ఆయన పేర్కొన్నారు. సెలబ్రిటీలతో పాటు ఎన్నారైల నుంచి కూడా బర్రెలక్కకు మద్దతు లభిస్తుంది.

# 30కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో బీసి కులగణన చేర్చడం హర్షణీయం

**కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని కలిసి అభినందనలు తెలిపిన ఆళ్ల రామకృష్ణ**

తెలంగాణ వీణ, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు హైదరాబాద్ బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ కృష్ణలో 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది.. ఈ సందర్భంగా 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం ఎన్నికల ప్రచారం లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపుకోసం చేస్తున్న ప్రచారం గురించి రాహుల్ గాంధీ కి వివరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపుకోసం ఆళ్ల రామకృష్ణ అతని బృందం చేస్తున్న కృషిని రాహుల్ గాంధీ అభినందించారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంగార్భంగా భారతదేశంలో కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా ఆళ్ల రామకృష్ణ తనను తాను పరిచయం చేసుకున్నారు.1414/2021 మరియు కుల గణన సమస్యపై ఇటీవలి పరిణామాలను రాహుల్ గాంధీ కి వివరించారు. అలాగే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చినందుకు రాహుల్‌జీని అభినందించారు మరియు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 26 బీసీ తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని అభ్యర్థించారు. ◌ంమోఃఊం జాతీయ సలహాదారుగా ఆళ్ల రామకృష్ణ మరియు జాతీయ అధ్యక్షుడు గౌడ కిరణ్ కుమార్ కూడా రాహుల్‌జీని కలుసుకున్నారు మరియు అఖిల భారత స్థాయిలో విద్యార్థుల సమస్యలపై వివరణాత్మక ప్రాతినిధ్యాన్ని సమర్పించారు.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written